

ఆ సారా తాగితే ఆరోగ్యం..
ప్రభుత్వానికి రూ. లక్ష కోట్ల ఆదాయం


# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక




డ్వాక్రా మహిళల కోసం 'స్వయం'


ప్రచురణ : కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 15 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08 బుధవారం 11-03-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## రూ.294 కోట్లతో కృష్ణా నదికి వరద రక్షణ గోడ నిర్మాణం

తాడేపల్లి వాసులకు దశాబ్దాల కల సాకారం

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి లోకేశ్..

తాడేపల్లి రిటైనింగ్ వాల్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి లోకేశ్

50 వేల మందికి వరద ముంపు నుంచి శాశ్వత పరిష్కారం

పైల్-రాఫ్ట్ టెక్నాలజీతో భూకంపాలను తట్టుకునేలా నిర్మాణం

నులకపేటలో రూ.65 లక్షలతో



కమ్యూనిటీ హాల్ ప్రారంభం

అమరావతి: ఏపీ మంత్రి నారా లోకేశ్ తన నియోజకవర్గం మంగళగిరి ప్రజలకు ఇచ్చిన మరో కీలక హామీని నెరవేర్చారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న తాడేపల్లి రిటైనింగ్ వాల్ (వరద రక్షణ గోడ) నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. రూ.294.20 కోట్ల అంచనా వ్యయంతో మిగతా..2లో

## రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి రూ.1000 కోట్లు పంపిస్తున్నారు: కేటీఆర్



- కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదన్న కేటీఆర్ మిగతా..2లో

## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో చెత్త సమస్య తీవ్ర రూపం దాల్చింది: నారాయణ



వైసీపీ పాలనను చెత్త పాలనగా అభివర్ణించిన నారాయణ

ఇప్పటి వరకు కోటి 15 లక్షల టన్నుల చెత్తను క్లియర్

## విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్న రేవంత్ వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శలు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయన్న సంజయ్
- పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్నారని మండిపాటు
- మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్న




హైదరాబాద్: కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో మిగతా..2లో

## ఢిల్లీ లిక్కర్ స్కామ్... కవిత, కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు



- సీబీఐ కేసులో నిందితులను విముక్తి చేసిన రౌస్ అవెన్యూ కోర్టు
- కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన సీబీఐ
- రివిజన్ పిటిషన్ పై వివరణ ఇవ్వాలంటూ నిందితులకు హైకోర్టు నోటీసులు

2లో




## ఇంకా ఏం కావాలో చెప్పండి

- ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు సర్కారు సిద్ధంగా ఉంది
- మీరాలం చెరువుపై రూ.300 కోట్లతో తీగల వంతెన నిర్మిస్తున్నాం
- పర్యాటక కేంద్రాలుగా తటాకాలు
- బతుకమ్మకుంటను ఇటీవల అభివృద్ధి చేశాం
- బమ్‌రుఖ్‌నుద్దౌలా చెరువు ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

2లో

# ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాలి...

## గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియంను పునరుద్ధరించాం

- ప్రభుత్వానికి మద్దతుగా నిలబడండి
- ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు సత్తా చాటడమే లక్ష్యంగా క్రీడా ప్రణాళికలు సిద్ధం చేయాల
- క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా తెలంగాణలో అన్ని సౌకర్యాలతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలి
- యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష



తెలంగాణలోని స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా, ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు మిగతా..2లో

## ఏపీలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోవడానికి జగన్ ప్రభుత్వమే కారణం



అమరావతి: వైసీపీ అధినేత జగన్ లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ చీఫ్ షర్మిల ధ్వజమెత్తారు. తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుద్దుకూరులో నిర్వహించిన 'ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర'లో భాగంగా ఆమె వైసీపీ ఐదేళ్ల పాలనపై నిప్పులు చెరిగారు. జగన్ హయాంలో లిక్కర్ మాఫియా రాజ్యమేలిందని, నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని పాడుచేయడమే కాకుండా రాష్ట్ర ఆదాయాన్ని కూడా కొల్లగొట్టారని ఆమె ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోవడానికి మిగతా..2లో

## ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు



ఖమ్మం జిల్లా వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతల బాధితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇవాళ పరామర్శించారు. ఇళ్లు కోల్పోయి కన్నీరు పెట్టుకుంటున్న మహిళలను చూసి ఆమె చలించిపోయారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆడబిడ్డల దుఃఖం, మిగతా..2లో

## భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్...!

ఢిల్లీ: పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న వేళ, కొచ్చి ఓడరేవులో తమ



యుద్ధనౌకకు ఆశ్రయం కల్పించినందుకు భారత్‌కు ఇరాన్ కృతజ్ఞతలు తెలిపిందని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ వెల్లడించారు. రాజ్యసభలో పశ్చిమాసియా పరిస్థితులపై ఆయన కీలక ప్రకటన చేశారు. శ్రీలంక సమీపంలో మిగతా..2లో



2లో

## ఏపీలో టెన్త్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్.. ఇక పరీక్షా కేంద్రం వెతకడం ఈజీ!

- క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే సులభంగా పరీక్షా కేంద్రం గుర్తింపు
- విద్యార్థుల ఇబ్బందుల నివారణకు ప్రభుత్వ కొత్త ఆలోచన
- హాల్‌టికెట్‌తో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం

# వైకాపా హయాంలోని తప్పులను సరిదిద్దుతున్నాం

## పేదవాడి ఆరోగ్యం కంటే వాళ్లకు డబ్బులే ముఖ్యమా?

- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు
- రికార్డులు తారుమారు చేయకుండా పక్కాగా పట్టా ఇవ్వాలి
- క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నాం
- ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిది



వైకాపా హయాంలో జరిగిన తప్పులను సరిదిద్దుతున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసినట్లు గుర్తు చేశారు. రికార్డులు తారుమారు చేయకుండా పక్కాగా పట్టా ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. మిగతా..2లో



## దేశంలో మహిళా బిలియనీర్ ప్రజాప్రతినిధులు.. టాప్-3 ఏపీ నుంచే!

- దేశంలో 14 మంది మహిళా ప్రజాప్రతినిధులు బిలియనీర్లుగా గుర్తింపు
- అత్యంత సంపన్నుల జాబితాలో తొలి మూడు స్థానాలు ఏపీ ఎమ్మెల్యేలవే
- రూ.716 కోట్లతో టీడీపీ ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి మొదటి స్థానం
- చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం కేవలం 10 శాతమేనన్న ఏడీఆర్

2లో

అఖండ భూమి

బుధవారం 11-03-2026

## ఢిల్లీ లిక్కర్ స్కామ్...
# కవిత, కేజ్రీవాల్ కు ఢిల్లీ హైకోర్టు నోటీసులు

ఢిల్లీ: దేశ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఢిల్లీ లిక్కర్ స్కామ్ మళ్లీ కీలక మలుపు తిరిగింది. ఫిబ్రవరి 27న రౌస్ అవెన్యూ కోర్టు అరవింద్ కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, కల్వకుంట్ల కవిత సహా మొత్తం 23 మందిని ఈ కేసు నుండి విముక్తి చేస్తూ తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సీబీఐ సవాల్ చేసింది. ఈ క్రమంలో సీబీఐ పిటిషన్ పై ఈరోజు హైకోర్టు విచారణ జరిపింది. ఈ విచారణలో భాగంగా ధర్మాసనం కేజ్రీవాల్, కవిత, సిసోడియాతో పాటు మిగిలిన నిందితులందరికీ నోటీసులు జారీ చేసింది. సీబీఐ దాఖలు చేసిన ఈ రివిజన్ పిటిషన్‌పై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. విచారణ సందర్భంగా సీబీఐ తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ... విచారణాధికారిపై కోర్టు చేసిన వ్యాఖ్యలు దర్యాప్తు సంస్థ మనోధైర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన హైకోర్టు, దర్యాప్తు సంస్థ, విచారణాధికారిపై ట్రయల్ కోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలపై స్టే విధిస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. అంతేకాకుండా, సీబీఐ కేసులో నిందితులు విడుదలయ్యారు కాబట్టి ఈడీ దాఖలు చేసిన మనీ లాండరింగ్ కేసు విచారణను కూడా నిలిపివేయాలని నిందితుల తరపు న్యాయవాదులు కోరారు.. హైకోర్టు భిన్నంగా స్పందించింది. సీబీఐ రివిజన్ పిటిషన్‌పై నిర్ణయం తీసుకునే వరకు మనీ లాండరింగ్ కేసు విచారణను వాయిదా వేయాలని ట్రయల్ కోర్టుకు సూచించింది. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.

# దిగివచ్చిన బంగారం..
# భారీగా తగ్గిన వెండి ధరలు

ఢిల్లీ: కొంతకాలంగా నిలకడగా కొనసాగుతున్న బంగారం, వెండి ధరలు ఇవాళ ఒక్కసారిగా కుప్పకూలాయి. అంతర్జాతీయంగా పలు అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ కీలకమైన లోహాల ధరలు తగ్గడం మార్కెట్ వర్గాలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఈ రోజు బులియన్ మార్కెట్లో పసిడి, వెండి ధరలు భారీ పతనమయ్యాయి. ఉదయం 10:30 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1960 తగ్గి రూ. 1,61,680కి చేరుకుంది. అలాగే, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1800 తగ్గి రూ. 1,48,200 వద్ద నిలిచింది. దీంతో పసిడి కొనుగోలు చేయాలనుకునే వారికి కాస్త ఊరట లభించినట్లయింది.

వెండి ధరలోనూ భారీ తగ్గుదల

మరోవైపు వెండి ధరలోనూ భారీ తగ్గుదల నమోదైంది. ఇవాళ ఒక్కరోజే కిలో వెండిపై ఏకంగా రూ. 5 వేలు తగ్గింది. ఈ తగ్గుదల తర్వాత హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ. 2.90 లక్షలకు చేరగా, దేశ రాజధాని ఢిల్లీలో రూ. 2.80 లక్షలుగా ఉంది. స్థిరంగా సాగుతున్న ధరలు ఒక్కసారిగా భారీగా తగ్గడంతో మార్కెట్లో ఆసక్తి నెలకొంది.

## రాష్ట్రపతికి అవమానం..
# పాత ఫొటోతో మోదీని ఇరుకునపెట్టిన మమత

ఢిల్లీ: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ప్రధాని నరేంద్ర మోదీ మధ్య రాజకీయ వివాదం మరోసారి తారస్థాయికి చేరింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు తమ ప్రభుత్వం అగౌరవం కలిగించిందంటూ ప్రధాని చేసిన విమర్శలకు సీఎం మమత ఒక పాత ఫోటోతో ఘాటుగా బదులిచ్చారు. రాష్ట్రపతి నిలబడి ఉండగా ప్రధాని కూర్చున్న ఫోటోను చూపిస్తూ.. అసలు గౌరవం ఇవ్వనిది ఎవరని ఆమె నిలదీశారు. మార్చి 7న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బెంగాల్ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా బాగ్డోగ్రా విమానాశ్రయంలో తనకు స్వాగతం పలికేందుకు ముఖ్యమంత్రిగానీ, కేబినెట్ మంత్రులుగానీ రాకపోవడంపై రాష్ట్రపతి అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన ప్రధాని మోదీ, టీఎంసీ ప్రభుత్వం ఒక గిరిజన మహిళా రాష్ట్రపతిని తీవ్రంగా అవమానించిందని, ఇది సిగ్గుచేటని విమర్శించారు. ఈ ఆరోపణలను సీఎం మమత తీవ్రంగా ఖండించారు. తాను ప్రజా సమస్యలపై కోల్‌కతాలో ధర్నాలో ఉన్నందునే రాలేకపోయానని, రాష్ట్ర ప్రభుత్వం తరపున మేయర్ హాజరయ్యారని వివరణ ఇచ్చారు. అంతేకాకుండా, 2024 మార్చిలో ఎల్‌కే అద్వానీకి భారతరత్న పురస్కారం అందించినప్పటి ఫోటోను ఆమె మీడియా ముందు ప్రదర్శించారు. ఆ ఫోటోలో రాష్ట్రపతి నిల్చుని ఉండగా ప్రధాని మోదీ కూర్చుని ఉన్నారని గుర్తుచేస్తూ.. బీజేపీ నేతలు తమకు గౌరవం గురించి నీతులు చెప్పవద్దని ఎదురుదాడికి దిగారు. ఈ రాజకీయ వివాదం ముదురుతున్న నేపథ్యంలో, కేంద్ర హోంమంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. రాష్ట్రపతి పర్యటనలో జరిగిన ప్రోటోకాల్ ఉల్లంఘనలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీంతో ఈ ఘటన పరిపాలనపరంగా కూడా ప్రాధాన్యం సంతరించుకుంది.

## వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలో
# చెత్త సమస్య తీవ్ర రూపం దాల్చింది

అమరావతి: గత వైసీపీ ప్రభుత్వంపై ఏపీ మంత్రి నారాయణ విమర్శనాస్త్రాలు సంధించారు. జగన్ ఐదేళ్ల పాలనను 'చెత్త పాలన'గా అభివర్ణిస్తూ, ఆ సమయంలో పేరుకుపోయిన వ్యర్థాల సమస్య రాష్ట్రానికి పెను సవాలుగా మారిందని ఆయన మండిపడ్డారు. వైసీపీ హయాంలో పట్టణాల్లో పారిశుద్ధ్యం పడకేయడం వల్లే నేడు భారీస్థాయిలో చెత్త నిల్వలు పేరుకుపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి 53 లక్షల టన్నుల చెత్త నిల్వలు పేరుకుపోయాయని గుర్తించినట్లు మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి, ఇప్పటివరకు కోటి 15 లక్షల టన్నుల చెత్తను క్లియర్ చేశామని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పది 'వేస్ట్ టు ఎనర్జీ' (చెత్త నుంచి విద్యుత్) ప్లాంట్లు ప్రారంభించామని, వాటిలో రెండు పూర్తి చేశామని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం ఆ ప్లాంట్లను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం వల్లే నేడు రాష్ట్రంలో చెత్త సమస్య ఇంత తీవ్రరూపం దాల్చిందని ఆయన ధ్వజమెత్తారు. భవిష్యత్తులో ఈ సమస్య తలెత్తకుండా ప్రధాన నగరాల్లో పీపీపీ పద్ధతిలో అత్యాధునిక వేస్ట్ ఎనర్జీ పవర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని నారాయణ పేర్కొన్నారు. వ్యర్థాల నిర్వహణలో శాస్త్రీయ పద్ధతులను అనుసరిస్తూ రాష్ట్రాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నెల్లూరు జిల్లా అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించిన ఆయన, పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, తాగునీటి ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.

## రాహుల్ బంధు కింద రేవంత్ రెడ్డి
# రూ.1000 కోట్లు పంపిస్తున్నారు: కేటీఆర్

హైదరాబాద్: 'రాహుల్ బంధు' పథకం కింద ప్రతి సంవత్సరం రూ.1000 కోట్లు ఇచ్చి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన పదవిని కాపాడుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. సిరిసిల్లలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, కేసీఆర్ హయాంలో డిసెంబర్ నెలలో రైతుబంధు పడేదని, కానీ ఇప్పుడు కోతల సమయం వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం వేయలేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలనలో రైతుబంధును నిలిపివేసి 'రాహుల్ బంధు' పేరుతో కొత్త పథకం తెచ్చారని ఎద్దేవా చేశారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రాహుల్ బంధు పథకం కింద గాంధీ కుటుంబానికి వెయ్యి కోట్ల రూపాయలు ఇస్తున్నాడని ఆరోపించారు. అందుకే కేసీఆర్ ముందే చెప్పారని, ఆలోచించి జాగ్రత్తగా ఓటు వేయాలని సూచించారని తెలిపారు. రేవంత్ రెడ్డి మూడుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారని విమర్శించారు. "నేను రుణ మాఫీ చేశానని అనుకుంటున్నా, రైతుబంధు వేశానని అనుకుంటున్నా" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల అన్నారని, అసలు ఆయన ముఖ్యమంత్రేనా అని నిలదీశారు. మరి ముఖ్యమంత్రిగా మీరెందుకు ఉన్నారని ప్రశ్నించారు. రైతుబంధు వేస్తే, రుణమాఫీ ఇస్తే మీకు తెలియకుండా ఉండటమేమిటని అన్నారు. హైదరాబాద్‌లో దోమలు బాగా పెరిగిపోయాయని, కానీ నగరంలో చెత్తను మాత్రం తీయడం లేదని విమర్శించారు.

## విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇస్తామన్న
# రేవంత్ వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శలు

హైదరాబాద్: కాలేజీ విద్యార్థినులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు పంపిణీ చేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజా భవన్‌లో జరిగిన కార్యక్రమంలో సీఎం ఈ కీలక ప్రకటన చేయగా, దీనిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ 'ఎక్స్' వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ప్రభుత్వ ప్రాధాన్యతలు ఎటు వెళుతున్నాయో అర్థం కావడం లేదని ఆయన మండిపడ్డారు. బండి సంజయ్ తన విమర్శల్లో ప్రధానంగా కాలేజీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రస్తావించారు. ఓవైపు వేల కోట్ల ఫీజులు పెండింగ్‌లో ఉన్నాయని, దీని కారణంగా విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే... మరోవైపు, అవేమీ పట్టించుకోకుండా ఉచిత ఈవీ స్కూటర్లు ఇస్తామని వాగ్దానాలు చేయడం ప్రజలను వంచించడమేనని ధ్వజమెత్తారు. దళితులు, గిరిజనులకు పంపిణీ చేయడానికి భూములు లేవని చెబుతున్న ప్రభుత్వం, జర్నలిస్టులు, మూసీ బాధితులకు ఫ్యూచర్ సిటీలో స్థలాలు ఎలా ఇస్తుందని ఆయన ప్రశ్నించారు. పెన్షన్లు ఇవ్వడానికి నిధులు లేవని సాకులు చెబుతున్నారని... మరి, మూసీ ప్రాజెక్టు కోసం వేల కోట్లు ఎక్కడి నుంచి వస్తున్నాయని నిలదీశారు. రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని బండి సంజయ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు దోమల బెడద పెరిగిందని... ప్రజలు తమ పని తాము చేసుకుంటున్నా, కాంగ్రెస్ నేతలు దోమల్లా వచ్చి ఇబ్బంది పెడుతున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# ఆడబిడ్డల కన్నీళ్లు మీకు మంచిది కాదు

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆడబిడ్డల దుఃఖం, వారి కన్నీళ్లు ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు. "నేను టూరిస్ట్‌ను కాదు. మీ సమస్యకు పరిష్కారం చూపేవరకూ ఇక్కడే ఉండి పోరాడతా" అని కవిత బాధితులకు భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్, మంత్రులు తక్షణమే వెలుగుమట్లకు వచ్చి బాధితులతో మాట్లాడి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు పంపడం అన్యాయమని మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ దుఃఖాన్ని కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నాయని ఆమె ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ వాళ్లు కూడా ఇళ్లు కూల్చడానికి ప్రయత్నాలు చేశారని కవిత అన్నారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చివేశారో అక్కడే తిరిగి స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు, సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికేంత వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కవిత స్పష్టం చేశారు.

# ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇవ్వాలి...



ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు సత్తా చాటడమే లక్ష్యంగా క్రీడా ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా తెలంగాణలో అన్ని సౌకర్యాలతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యమిచ్చేలా, ఒలంపిక్స్‌లో రాష్ట్ర క్రీడాకారులు సత్తా చాటడమే లక్ష్యంగా క్రీడా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పారు. క్రీడలకు అవసరమైన మైదానాలు, యూనివర్సిటీ, శిక్షణ తదితర అంశాలపై క్రీడాశాఖకు సంబంధించి ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. రాష్ట్రంలో తలపెట్టిన యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ అంతర్జాతీయ ప్రమాణాలు కలిగిన మైదానాలతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించడంపై చర్చించారు. ఈ సందర్భంగా నిర్మాణాలకు సంబంధించిన పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు పలు సూచనలు చేశారు.

గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియంను పునరుద్ధరించాం

'గచ్చిబౌలి ఔట్‌డోర్ స్టేడియంను పునరుద్ధరించడంతో పాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలి'అని సీఎం ఆదేశించారు. నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్‌నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, క్రీడాకారులకు శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు వాకిటి శ్రీహరి సైతం పాల్గొన్నారు.

ప్రభుత్వానికి మద్దతుగా నిలబడండి

'హైదరాబాద్ అత్యంత పురాతన, ప్రాముఖ్యత కలిగిన నగరం. ఆ ప్రాభవం కోల్పోయే ప్రమాదం ఉంది. దీన్ని ఒక సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో పనిచేస్తున్నాం. బతుకమ్మ కుంటను అభివృద్ధి చేశాం. ఏడాది కిందట బుమ్-రుక్న్-ఉద్-దౌలా చెరువు ఎలా ఉంది. ఇప్పుడేలా ఉంది'అని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. 'ఈ ఒరిజినల్ సిటీని అభివృద్ధి చేయడానికి అవసరమైన నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ప్రస్తుతం కొనసాగుతున్న పనులను చూడండి. ఆ పనులను చూసి ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి... అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు ఈ సందర్భంగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ,రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్‌తో పాటు ప్రజా ప్రతినిధులు, ఉన్నధికారులు పాల్గొన్నారు.

హైదరాబాద్ గచ్చిబౌలి జీఎంసీ బాలయోగి స్టేడియంలో ప్రతిష్టాత్మక మహిళల FIH Hockey World Cup 2026 క్వాలిఫయర్స్ టోర్నమెంట్‌ను ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి ప్రారంభించారు. భారత్‌కు ఉరుగ్వే టీమ్‌కు మధ్య మ్యాచ్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. వచ్చే ఆగస్టులో బెల్జియం, నెదర్లాండ్స్‌లో జరగనున్న ప్రపంచ హాకీ కప్ కోసం క్వాలిఫయర్స్ మ్యాచ్‌లు హైదరాబాద్‌లో జరుగుతున్నాయి. 8వ తేదీ నుంచి 14వ తేదీ వరకు జరగనున్న ఈ క్వాలిఫైయింగ్ మ్యాచ్ టోర్నమెంట్‌లో 8 దేశాలు పాల్గొంటున్నాయి. గ్రూప్ - ఏ లో ఆస్ట్రియా, ఇంగ్లండ్, ఇటలీ, కొరియా దేశాలు, గ్రూప్ - బీ లో ఇండియా, స్కాట్‌లాండ్, ఉరుగ్వే, వేల్స్ జట్లు పాల్గొంటున్నాయి. ఈ ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు వాకిటి శ్రీహరి,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## రూ.294 కోట్లతో కృష్ణా నదికి
# వరద రక్షణ గోడ నిర్మాణం
### తాడేపల్లి వాసుల దశాబ్దాల కల సాకారం

మొదటి పేజీ తరువాయి

రూ.294.20 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టును చేపట్టనున్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలోనే పరిపాలన అనుమతులు, టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి పనులకు శ్రీకారం చుట్టడం గమనార్హం. ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణా నది కుడి వైపున 0.9 కి.మీ నుంచి 2.610 కి.మీ వరకు ఈ గోడను నిర్మించనున్నారు. సాధారణ గోడలా కాకుండా భూమిలోకి 26 నుంచి 38 మీటర్ల లోతు వరకు 1,920 పైల్స్ వేసి, ఆధునిక పైల్-రాఫ్ట్ సాంకేతికతతో దీన్ని నిర్మిస్తారు. భవిష్యత్తులో 15 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చినా, భూకంపాలు సంభవించినా తట్టుకునేలా దీన్ని డిజైన్ చేశారు. ఈ రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయితే తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహానాడు కాలనీ సహా పలు లోతట్టు ప్రాంతాల్లోని సుమారు 50 వేల మంది ప్రజల వరద కష్టాలు శాశ్వతంగా తీరనున్నాయి. అంతేకాకుండా అమరావతిలోని కొన్ని ప్రాంతాలకు, జాతీయ రహదారి 65కు కూడా ఈ గోడ రక్షణగా నిలుస్తుంది. ఈ కార్యక్రమాలతో పాటు మంత్రి లోకేశ్ నులకపేటలో నూతనంగా నిర్మించిన కమ్యూనిటీ హాల్‌ను కూడా ప్రారంభించారు. శ్రీరంగం ఫౌండేషన్ సహకారంతో రూ.65 లక్షల సీఎస్ఆర్ నిధులతో ఈ భవనాన్ని నిర్మించారు. నియోజకవర్గంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# భారత్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఇరాన్...!

మొదటి పేజీ తరువాయి

శ్రీలంక సమీపంలో ఇరాన్‌కు చెందిన 'ఐఆర్ఐఎస్ దేనా' యుద్ధనౌక అమెరికా జలాంతర్గామి దాడికి గురై మునిగిపోయిన సంగతి తెలిసిందే. సాంకేతిక సమస్యలు ఎదుర్కొంటున్న మరో ఇరాన్ యుద్ధనౌక 'ఐఆర్ఐఎస్ లావన్' భారత్ సాయం కోరింది. అందుకు భారత్ వెంటనే స్పందించి, కొచ్చి పోర్టులో డాక్ చేసేందుకు అంగీకరించింది. దీనిపై స్పందించిన జైశంకర్.. "ఫిబ్రవరి 20న ఇరాన్ మూడు నౌకల కోసం అనుమతి కోరగా, మార్చి 1న కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో మార్చి 4న కొచ్చికి చేరుకున్న ఆ నౌక సిబ్బందికి ప్రస్తుతం భారత నౌకాదళ కేంద్రాల్లో ఆశ్రయం కల్పిస్తున్నాం. మానవతా దృక్పథంతో తీసుకున్న ఈ నిర్ణయం సరైనదే" అని స్పష్టం చేశారు. ఫిబ్రవరి 20, మార్చి 5 తేదీల్లో ఇరాన్ విదేశాంగ మంత్రి అరాఘ్చితో తాను మాట్లాడినట్లు ఆయన సభకు తెలిపారు. పశ్చిమాసియా సంక్షోభంపై భారత్ మూడు విధానాలకు కట్టుబడి ఉందన్నారు. చర్చల ద్వారా శాంతిని నెలకొల్పడం, ఆ ప్రాంతంలో ఉన్న భారతీయుల భద్రత, అలాగే దేశ ఇంధన భద్రత, వాణిజ్య ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. మరోవైపు, జైశంకర్ ప్రకటన సమయంలో విపక్షాలు వ్యవహరించిన తీరుపై సభా నాయకుడు జేపీ నడ్డా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. విపక్షాలకు జాతీయ ప్రయోజనాల కంటే రాజకీయాలు, సభలో గందరగోళం సృష్టించడం మీదే ఆసక్తి ఎక్కువని విమర్శించారు. గతంలో వక్ఫ్ బిల్లు, బడ్జెట్ సమావేశాలు, ఆపరేషన్ సిందూర్ వంటి కీలక అంశాలపై చర్చ జరుగుతున్నప్పుడు కూడా విపక్షాలు ఇలాగే సభ నుంచి వాకౌట్ చేశాయని ఆయన గుర్తుచేశారు. ఆత్మనిర్భర్ భారత్ పట్ల వారికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని నడ్డా ధ్వజమెత్తారు.

## ఏపీలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోవడానికి
# జగన్ ప్రభుత్వమే కారణం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో డ్రగ్స్ సంస్కృతి పెరిగిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని, కంటైనర్ల కొద్దీ మాదకద్రవ్యాలు రాష్ట్రంలోకి వచ్చాయని ఆరోపించారు. రాజకీయ అంశాలపైనా స్పందిస్తూ... ప్రత్యేక హోదా కోసం మోదీ కాలర్ పట్టుకుంటానని చెప్పిన జగన్, అధికారంలోకి వచ్చాక బీజేపీకి సాగిలపడ్డారని విమర్శించారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారని, పోలవరం ప్రాజెక్టును కూడా నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ మహిళలకు 50 శాతం రిజర్వేషన్లతో అండగా ఉంటుందని, కానీ బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సభలో పాల్గొన్న పార్టీ మహిళా అధ్యక్షురాలు అమర్ జహాబేగ్ మాట్లాడుతూ, సొంత తల్లికి, చెల్లికి న్యాయం చేయలేని వ్యక్తి రాష్ట్రానికి ఎలా మేలు చేస్తారని వ్యాఖ్యానించారు.

# వైకాపా హయాంలోని తప్పులను సరిదిద్దుతున్నాం

మొదటి పేజీ తరువాయి



పక్కాగా పట్టా ఇవ్వాలని నిర్ణయించినట్లు చెప్పారు. క్యూఆర్ కోడ్‌తో పట్టాదారు పాసుపుస్తకాలు ఇస్తున్నామన్నారు. నంద్యాల జిల్లా పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు.. కొత్తబురుజు గ్రామసభలో పాల్గొని రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా పట్టా ఇప్పించే బాధ్యత కూటమి ప్రభుత్వానిదన్నారు. సమస్యలన్నీ పరిష్కరించాకే కొత్త పాసుపుస్తకాలు ఇస్తున్నామని, భవిష్యత్‌లోనూ ఎక్కడా తప్పులు జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారు. " గత ప్రభుత్వ హయాంలో మద్యాన్ని కల్తీ చేసి వేల మందిని పొట్టన పెట్టుకున్నారు. పేదవాడి ఆరోగ్యం కంటే వాళ్లకు డబ్బులే ముఖ్యమా? తిరుమల ప్రసాదాన్ని కూడా కల్తీ చేశారు. తిరుమల పవిత్రతను దెబ్బతీయాలని చూశారు. వేంకటేశ్వరస్వామిని అపవిత్రం చేయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించను. ఇతర మతాల సంప్రదాయాలను కాపాడతాం. కుట్రపూరితంగా మత విద్వేషాలు రెచ్చగొట్టాలని చూస్తే ఊరుకునేది లేదు. ప్రజల జీవితాలు, ఆరోగ్యంతో ఆడుకున్నారు. గత ప్రభుత్వ హయాంలో అంతా కల్తీ.. కుంభకోణాలే. ముఠాలు వద్దు.. గ్రామాల ప్రశాంతతే ముద్దు అని అందర్నీ కలిపా. రౌడీయిజం, ముఠా కక్షలు లేకుండా చేశాం. రాయలసీమను రతనాల సీమగా మారుస్తా. ఉద్యానవనంగా చేసి చూపిస్తాం. ఇక్కడి ఉత్పత్తులకు ప్రపంచస్థాయిలో మార్కెట్ కల్పిస్తాం" అని చంద్రబాబు అన్నారు.

## స్వల్పంగా తగ్గిన భారత్ ఆయుధ దిగుమతులు..
# పెరిగిన పాకిస్థాన్ కొనుగోళ్లు

ఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఆయుధాలను అత్యధికంగా దిగుమతి చేసుకుంటున్న దేశాల్లో భారత్ రెండో స్థానంలో నిలిచింది. 2021-2025 మధ్య కాలంలో ప్రపంచ ఆయుధ దిగుమతుల్లో భారత్ వాటా 8.3 శాతంగా ఉందని స్టాక్‌హోమ్ ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తన తాజా నివేదికలో వెల్లడించింది. రష్యాతో యుద్ధం నేపథ్యంలో ఉక్రెయిన్ 9.7 శాతం వాటాతో ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉంది. సిప్రి విడుదల చేసిన 'ట్రెండ్స్ ఇన్ ఇంటర్నేషనల్ ఆర్మ్స్ ట్రాన్స్‌ఫర్స్-2025' నివేదిక ప్రకారం.. గత ఐదేళ్లతో (2016-20) పోలిస్తే 2021-25 మధ్యకాలంలో భారత్ ఆయుధ దిగుమతులు 4.0 శాతం తగ్గాయి. దేశీయంగా ఆయుధాలను డిజైన్ చేసి, తయారు చేసే సామర్థ్యం పెరగడమే ఇందుకు ఒక కారణంగా నివేదిక పేర్కొంది. అయితే, దేశీయ ఉత్పత్తిలో తరచూ జరుగుతున్న జాప్యం వల్ల విదేశీ సరఫరాదారులపై ఆధారపడటం కొనసాగుతోందని కూడా తెలిపింది. ఫ్రాన్స్ నుంచి 140 యుద్ధ విమానాలు, జర్మనీ నుంచి 6 జలాంతర్గాముల కొనుగోలుకు ఇటీవల కుదుర్చుకున్న ఒప్పందాలు ఇందుకు నిదర్శనమని వివరించింది. గత దశాబ్ద కాలంగా భారత్ తన ఆయుధాల కొనుగోళ్ల కోసం రష్యాపై ఆధారపడటాన్ని తగ్గించుకుని, పశ్చిమ దేశాల వైపు మొగ్గు చూపుతోంది. 2021-25 మధ్య కాలంలో భారత్‌కు రష్యా అతిపెద్ద ఆయుధ సరఫరాదారుగా ఉన్నప్పటికీ, దాని వాటా 40 శాతానికి పడిపోయింది. గతంలో ఇది 70 శాతం వరకు ఉండేది. ఇదే సమయంలో ఫ్రాన్స్ (29 శాతం), ఇజ్రాయెల్ (15 శాతం) నుంచి భారత్ దిగుమతులు గణనీయంగా పెరిగాయి. చైనా, పాకిస్థాన్‌లతో ఉన్న ఉద్రిక్తతల కారణంగానే భారత్ తన ఆయుధ దిగుమతులను కొనసాగిస్తోందని సిప్రి నివేదిక విశ్లేషించింది. మరోవైపు, పాకిస్థాన్ ప్రపంచంలో ఐదో అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా (4.2 శాతం వాటా) ఉంది. గత ఐదేళ్లతో పోలిస్తే పాకిస్థాన్ దిగుమతులు 66 శాతం పెరిగాయి. పాకిస్థాన్‌కు చైనా 80 శాతం ఆయుధాలను సరఫరా చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా అమెరికా 42 శాతం వాటాతో అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారుగా తన స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ఫ్రాన్స్ (9.8 శాతం) రెండో స్థానంలో నిలవగా, రష్యా మూడో స్థానానికి పరిమితమైంది.

## దేశంలో మహిళా బిలియనీర్ ప్రజాప్రతినిధులు..
# టాప్-3 ఏపీ నుంచే!

ఢిల్లీ: దేశ రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం, వారి ఆర్థిక స్థితిగతులపై అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) విడుదల చేసిన నివేదికలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా ప్రజాప్రతినిధుల్లో (ఎంపీలు, ఎమ్మెల్యేలు) 14 మంది బిలియనీర్లు ఉండగా, వీరిలో అత్యంత సంపన్నుల జాబితాలో తొలి మూడు స్థానాలనూ ఏపీకి చెందిన ఎమ్మెల్యేలే కైవసం చేసుకోవడం గమనార్హం. వీరిలో టీడీపీకి చెందిన కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రూ.716 కోట్ల ఆస్తితో దేశంలోనే అత్యంత సంపన్న మహిళా ప్రజాప్రతినిధిగా మొదటి స్థానంలో నిలిచారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏడీఆర్ 'విమెన్ పొలిటికల్ పార్టిసిపేషన్ అండ్ రిప్రజెంటేషన్ ఇన్ ఇండియా' పేరుతో ఈ నివేదికను విడుదల చేసింది. 2024 సార్వత్రిక ఎన్నికల అఫిడవిట్ల ఆధారంగా ఈ విశ్లేషణ చేసింది. ఈ నివేదిక ప్రకారం రూ.716 కోట్ల ఆస్తితో ప్రశాంతి రెడ్డి మొదటి స్థానంలో ఉండగా, కడప టీడీపీ ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి రూ.388 కోట్ల ఆస్తితో రెండో స్థానంలో ఉన్నారు. ఇక, నెల్లిమర్ల నుంచి గెలిచిన జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవి రూ.291 కోట్ల ఆస్తులతో మూడో స్థానంలో నిలిచారు.

## ఏపీలో టెన్త్ హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్..
# ఇక పరీక్షా కేంద్రం వెతకడం ఈజీ!

అమరావతి: ఏపీలో పదో తరగతి విద్యార్థుల కోసం ప్రభుత్వం ఒక కొత్త సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. పరీక్షా కేంద్రాలను గుర్తించడంలో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు ఈ ఏడాది నుంచి హాల్‌టికెట్లపై క్యూఆర్ కోడ్‌ను ముద్రిస్తోంది. దీంతో పరీక్షా కేంద్రాలను సులభంగా గుర్తించేందుకు వీలు కలుగుతుంది. గతంలో ముఖ్యంగా పట్టణాలు, నగరాల్లోని విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలను వెతుక్కోవడానికి ఇబ్బందులు పడేవారు. ఈ సమస్యను అధిగమించేందుకే ప్రభుత్వం ఈ నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. స్మార్ట్‌ఫోన్‌తో ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు, పరీక్షా కేంద్రం చిరునామా, రూట్ మ్యాప్ వంటి వివరాలు కనిపిస్తాయి. దీనివల్ల విద్యార్థులు ఎలాంటి గందరగోళం లేకుండా సమయానికి కేంద్రానికి చేరుకోవచ్చు.

# ఇంకా ఏం కావాలో చెప్పండి
## ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు సర్కారు సిద్ధంగా ఉంది

హైదరాబాద్: హైదరాబాద్‌లోని చెరువులకు ఆక్రమణల నుంచి విముక్తి కల్పించి పర్యాటక, ఆర్థిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కబ్జా కోరల్లో చిక్కుకున్న అంబర్‌పేటలోని బతుకమ్మకుంటను ఇటీవల అభివృద్ధి చేశామని, గతేడాది దసరాకు వేలమంది ఆడబిడ్డలు అక్కడ బతుకమ్మ ఆడిన సందర్భాన్ని గుర్తు చేశారు. పాతబస్తీ శివరాంపల్లి హసన్‌నగర్‌లో ఆక్రమణల చెరవీడి, సుందరీకరణ పనులు పూర్తి చేసుకున్న బమ్‌రుఖ్‌నుద్దౌలా చెరువును సీఎం ప్రారంభించారు. అనంతరం సభలో ప్రసంగిస్తూ.. "పాతబస్తీని మరింత అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో.. బెంగళూరు జాతీయ రహదారిపై పొడవైన పైవంతెనను పూర్తిచేశాం. నిధులను ఎప్పటికప్పుడు విడుదల చేస్తుండటంతో మెట్రోరైలు పనులు శరవేగంగా సాగుతున్నాయి. మీరాలం చెరువుపై రూ.300 కోట్లతో తీగల వంతెన నిర్మిస్తున్నాం. ఇంకా ఏం కావాలో చెప్పండి. ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు సర్కారు సిద్ధంగా ఉంది. మాకు కావాల్సిందల్లా మీ ఆశీర్వాదమే' అని పాతబస్తీ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. 'నగరంలో ఎక్కడ చూసినా చెత్త కనిపిస్తోంది.

### ఆ సారా తాగితే ఆరోగ్యం.. ప్రభుత్వానికి రూ. లక్ష కోట్ల ఆదాయం

రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఇప్ప పువ్వు సారా గురించి చర్చిస్తానని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం జడ్చర్లలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి విలేకర్లతో మాట్లాడారు. ఇప్ప పువ్వు సారాకు 5,000 ఏళ్ల చరిత్ర ఉందని గుర్తు చేశారు. అది పూర్తిగా ఆరోగ్యకరమైన ఆర్గానిక్ అని తెలిపారు. ఇప్ప పువ్వు సారా తయారీ వల్ల రాష్ట్రానికి కోట్ల రూపాయిలలో ఆదాయం వస్తుందని వెల్లడించారు. దీనిని ప్రతిపక్ష పార్టీల వారు సైతం అభినందిస్తారని అన్నారు.గతంలో ఇప్ప పువ్వు సార తాగిన వాళ్లు 115 ఏళ్లు బతికారని గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం కల్తీ బ్రాండ్ల తాగిన వారు కేవలం 60 ఏళ్ళు మాత్రమే బతుకుతున్నారని చెప్పారు. విదేశాలలో అనేక కల్తీ బ్రాండ్లు ఉన్నాయని.. వాటికి మార్కెట్‌లో అధిక డిమాండ్ ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎస్టీ సోదరులు ఆర్థికంగా ఎదగాలంటే ఇప్ప పువ్వు సారాకు ప్రాధాన్యత కల్పించాలని తాను ప్రభుత్వాన్ని కోరతానని అన్నారు. తెలంగాణలో ఇప్ప పువ్వు సారతో రూ. లక్ష కోట్ల రెవెన్యూ వచ్చే విధంగా మార్కెట్ ఎక్స్‌పోర్ట్ కూడా చేయవచ్చని జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వివరించారు.

# డ్వాక్రా మహిళల కోసం 'స్వయం'

డ్వాక్రా మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు బ్రాండింగ్ కల్పించడంతోపాటు అంతర్జాతీయ మార్కెట్‌లో విక్రయించేందుకు 'స్వయం' పేరిట కొత్త పథకాన్ని తీసుకువస్తున్నట్లు సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం ఆయన విజయనగరంలో విలేకరులతో మాట్లాడుతూ 'స్వయం' పథకం త్వరలోనే కార్యరూపం దాల్చుతుందన్నారు. డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు బ్రాండింగ్, అంతర్జాతీయ స్థాయిలో వాటిని విక్రయించడానికి అనుమతులు, ప్రమాణాల కోసం పలు సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు తెలిపారు.

## బ్రెయిన్ క్యాన్సర్ తో బాధపడుతున్న చిన్నారికి చేయూత

రెయిన్బో హై స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు సహాయనిధి



**యర్రగొండపాలెం మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న గోపిక పూర్ణిమ అనే విద్యార్థిని బ్రెయిన్ క్యాన్సర్ ( మెదడులో గడ్డ) తో బాధ పడుతూ ఉంది ఆ పాప చికిత్స కోసం తమ వంతు సహాయం అందించాలని రెయిన్బో హై స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థినీ విద్యార్థులు సహాయనిధి ద్వారా గత వారం రోజులుగా తమ వంతు సహాయాన్ని అందించారు. అలా వసూలు చేసిన మొత్తాన్ని రెయిన్బో హై స్కూల్ ఛైర్మెన్ దొంతా కిరణ్ గౌడ్ చేత పూర్ణిమ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. పాప చికిత్సకు సహాయం చేసిన ఉపాధ్యాయులను, విద్యార్థినీ విద్యార్థులను పాఠశాల చైర్మన్ కిరణ్ గౌడ్ అభినందించారు.

## కొక్కిరమ్మ తల్లి జాతర 29 నుంచి



**జి.మాడుగుల, మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** జి.మాడుగుల జి.మాడుగుల మండలం, పాలమామిడి పంచాయతీ, కిక్కిరాపల్లి గ్రామంలో వెలసిన కొక్కిరమ్మ తల్లి జాతరను ఈనెల 29 నుంచి 31 వరకు మూడు రోజులు వైభవంగా నిర్వహించనున్నట్లు సర్పంచ్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఈనెల 10వ తేదీ నుంచి నిర్వహిస్తున్న మండల స్థాయి క్రికెట్ వాలీబాల్ పోటీలను స్థానిక సీఐ శ్రీనివాసరావు, ఎస్సై సాయిరాం పడాల్ ప్రారంభించారు. ఆసక్తి కలిగిన క్రికెట్, వాలీబాల్ జట్లు వారి యొక్క పేర్లను నమోదు చేసుకోవాలని తెలిపారు. గెలుపొందిన వాళ్లకి బహుమతులు అందజేస్తామన్నారు. మూడు రోజులపాటు కొక్కిరమ్మ తల్లి కి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు గేమిలి అప్పారావు, మాజీ సర్పంచ్ పాంగి భాస్కరరావు, వైసీపీ యువజన నాయకుడు సల్లంగి ప్రశాంత్, వార్డ్ మెంబర్ మత్స్యరాజు, కమిటీ సభ్యులు బాబ్జి, సుమన్, రాము, మధు, లక్ష్మణ్, మహేష్, రామ్మూర్తి ,తదితరులు పాల్గొన్నారు

## ఎంపిటిసి ఉలవల లక్ష్మి మనవడు తొలి పుట్టినరోజు వేడుకలు ఘనంగా



**రంపచోడవరం, మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలో స్థానిక ఎంపిటిసి ఉలవల లక్ష్మి మనవడు తొలి పుట్టినరోజు వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం ప్రాంతంలో నిర్వహించిన వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, రంపచోడవరం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ నాగులపల్లి ధనలక్ష్మి హాజరై చిన్నారికి ఆశీస్సులు అందించారు. కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు కూడా వేడుకల్లో పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిన్నారి ఆయురారోగ్యాలతో ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పండా వెంకటలక్ష్మి రామకృష్ణ, ఎంపీపీ బంధం శ్రీదేవి, దేవీపట్నం మండలం ఎంపీపీ కుంజం మురళి, రంపచోడవరం మండల పార్టీ అధ్యక్షుడు జల్లేపల్లి రామన్న దొర, స్థానిక సర్పంచ్ మంగ బొజ్జయ్య, వైస్ ఎంపీపీ పండా కుమారి, బొప్పా శేఖర్, రత్న రాజు, పోలవరం సర్పంచ్ రామకృష్ణ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ వంశీ, త్రినాథ్, వాడపల్లి ఎంపిటిసి మంగ, రూతు, పూజ, యూత్ ప్రెసిడెంట్ శ్రీరామ్ కుమార్, వార్డ్ మెంబర్ రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు కలిసి చిన్నారి తొలి పుట్టినరోజును ఆనందంగా జరుపుకోవడం విశేషంగా నిలిచింది.

## జనసేన ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ



**నాతవరం మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** నాతవరం జనసేన పార్టీ కార్యాలయంలో మంగళవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో పదో తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల జీవితంలో పదో తరగతి ఒక ముఖ్యమైన మలుపు అని తెలిపారు. ఈ దశలో క్రమశిక్షణతో చదువుకుంటూ సమయపాలన పాటిస్తే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. పరీక్షలను భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొని, ఆత్మవిశ్వాసంతో రాస్తే తప్పకుండా ఉత్తమ ఫలితాలు వస్తాయని సూచించారు. అలాగే మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్య ద్వారా మంచి భవిష్యత్తును నిర్మించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల జనసేన అధ్యక్షుడు వెలగల వెంకటరమణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు సూరిశేఖర్, నాతవరం నాయకులు మాకిరెడ్డి వెంకటరమణ, బొడ్డు పూర్ణచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి ఫూలే కి ఘన నివాళి



**యర్రగొండపాలెం మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** రెయిన్బో హైస్కూల్లో మంగళవారం: భారత దేశపు మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి ఫూలే వర్ధంతి కార్యక్రమం స్థానిక రెయిన్బో పాఠశాలలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మెన్ కిరణ్ గౌడ్ సావిత్రి బాయి ఫూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సంఘ సంస్కర్తగా బడుగు బలహీనర్గాలకు అండగా ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మొల్లేరు యువతకు ప్రోత్సాహం జూనియర్ జట్టుకు క్రికెట్ కిట్ అందజేత




**గంగవరం, మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా గంగవరం మండలం మొల్లేరు గ్రామంలో యువతను క్రీడల వైపు ప్రోత్సహించాలనే లక్ష్యంతో గ్రామ సీనియర్ క్రికెట్ జట్టు సభ్యులు ఆదర్శప్రాయమైన కార్యక్రమాన్ని చేపట్టారు. యువత మంచి మార్గంలో ముందుకు సాగాలని భావించి సీనియర్ జట్టు సభ్యులు జూనియర్ క్రికెట్ జట్టుకు క్రికెట్ కిట్‌ను అందజేశారు.సీనియర్ క్రికెట్ జట్టు కెప్టెన్ వెంకీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జట్టు సభ్యులు కలిసి గ్రామంలోని జూనియర్ ఆటగాళ్లకు క్రికెట్ కిట్‌ను అందించి వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత మద్యం, జూదం వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలను అలవర్చుకోవాలని సూచించారు. అలాగే మొబైల్ ఫోన్ గేమ్స్‌కు అధికంగా అలవాటు పడకుండా శారీరక వ్యాయామం కలిగించే క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని చెప్పారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయని సీనియర్ జట్టు సభ్యులు పేర్కొన్నారు. గ్రామంలోని చిన్నారులు మరియు యువకులు క్రీడల్లో ప్రతిభ కనబర్చి భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఈ క్రికెట్ కిట్‌ను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ యువత హర్షిస్తూ సీనియర్ క్రికెట్ జట్టు సభ్యుల సేవాభావాన్ని అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు గ్రామ యువతలో క్రీడల పట్ల ఆసక్తిని పెంచి వారికి మంచి దిశను చూపుతాయని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన పిహెచ్సి చైర్మన్ గౌతు చినబాబు



**కిర్లంపూడి, మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** కిర్లంపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలతో గర్భాశయ ముఖ క్యాన్సర్ (హెచ్ పి వి)వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని వైద్యాధికారి డాక్టర్ రాంబాబు నాయక్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గౌతు చినబాబు విచ్చేసి వ్యాక్సిన్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా గౌతు చినబాబు మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్ వేయించుకోవాలన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వైద్యం సేవలందించడంలో ముందడుగు వేస్తున్నారన్నారు.డాక్టర్ రాంబాబు నాయక్ మాట్లాడుతూ వ్యాక్సిన్ వేయవలసిన బాలికలు సుమారు 128 మంది ఉన్నట్లు గుర్తించినట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి హేమాంజలి,పిహెచ్ఎన్ వైకె అన్నపూర్ణ,ఫార్మసీ ఆఫీసర్ బొల్లు గంగాధర్,ఉప సర్పంచ్ గౌతు జగన్నాధరావు,నాయకులు కాళ్ళ వెంకటేష్ ఎరికిరెడ్డి బాబ్జి,మాదిరెడ్డి సూరిబాబు,అనంతలక్ష్మి,రమణ ఏఎన్ఏంలు,ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## నూతన ఎస్సై ను కలిసి సత్కరించిన బహుజన సమాజ్ పార్టీఇన్చార్జి ప్రసాదరావు జనం న్యూస్ రిపోర్టర్ నాగేశ్వరావు



**పుల్లల చెరువు మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** ఎర్రగొండపాలెం నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన దేవకుమార్ ను మంగళవారం పోలీస్ స్టేషన్లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించిన బహుజన సమాజ్ పార్టీ ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్చార్జి రాచేటి ప్రసాదరావు మరియు జనం న్యూస్ రిపోర్టర్ యన్. వి నాగేశ్వరావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రగొండపాలెం టౌన్ లోని ట్రాఫిక్, శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. అలాగే అసాంఘిక కార్యక్రమాల పైన, జూదాల పైన, మాదకద్రవ్యాల పైన ఉక్కు పాదం మోపి ప్రజలలో మరింత పేరు తెచ్చుకోవాలని వారు కోరారు.

## జనసేన సభ్యత్వ నమోదును వేగవంతం చేసిన జనసేన పార్టీ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల మంగళవారం వారపు సంతలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేసిన నర్సీపట్నం జనసేన పార్టీ ఇన్చార్జి రాజాన వీర సూర్యచంద్ర చుట్టుపక్కల నుంచి వచ్చిన ప్రజలను సమయత్వం చేసి జనసేన పార్టీ సభ్యత్వం గురించి వివరించి సభ్యుని మోదును చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాతవరం మండలం ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు సూర్య శేఖర్ మాధవనగరం జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాడ కృష్ణ పూర్ణచందు మాకిరెడ్డి వెంకటరమణ జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పోలవరం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తొలి సమావేశం విజయవంతం




**రంపచోడవరం, మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా నాయకుల తొలి సమావేశం మంగళవారం రంపచోడవరం పట్టణంలో నిర్వహించబడింది. బిషప్ డాక్టర్ చంద్రపాల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశం ఆయన మందిరంలో సజావుగా సాగింది. జిల్లాలోని పన్నెండు మండలాల నుంచి నియమించబడిన నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశానికి జిల్లా ముఖ్య కార్యదర్శి పాస్టర్ సి. సామ్యూల్ అధ్యక్షత వహించారు. జిల్లాలోని క్రైస్తవ సంఘాలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కార మార్గాలు, అలాగే సంఘ సంక్షేమం, సంఘ స్థాపన వంటి అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. సమావేశంలో మాట్లాడిన బిషప్ డాక్టర్ చంద్రపాల్ క్రైస్తవ సంఘాల సంక్షేమం, ఐక్యత కోసం పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ముఖ్య పాత్ర పోషించాల్సిన అవసరాన్ని వివరించారు. ఫెలోషిప్ గౌరవ సలహాదారుడు లేవీ బర్నబాస్ పలు సూచనలు చేస్తూ సంఘ బలపరిచే చర్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాలోని 12 మండలాల నుంచి వచ్చిన నాయకులు తమ తమ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను సమావేశంలో వెల్లడించారు. ఆ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం సాధించే దిశగా జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ మనోహర్, ట్రెజరర్ బిషప్ మార్కు, జిల్లా జనరల్ సెక్రెటరీ సామ్యూల్, జాయింట్ సెక్రెటరీ జి. సియోను, దేవీపట్నం నుంచి సాల్మన్, పీటర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కూనవరం, వీఆర్‌పురం, ఎటపాక, చింతూరు మండలాల నుంచి నాయకులు హాజరయ్యారు. రానున్న రోజుల్లో పోలవరం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ క్రైస్తవ సేవకులు, సంఘాలు మరియు నాయకులకు సహకారం అందిస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళల అకాడమీ చైర్మన్ వంపూరి గంగులయ్య శుభాకాంక్షలు తెలియజేశారు.

## కర్నికోట గ్రామానికి తాగునీటి ఊరట బేస్ సంస్థతో దశాబ్దాల సమస్యకు పరిష్కారం





**గుర్తేడు మండలం,మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం గుర్తేడు మండలం కర్నికోట గ్రామం పైవీధి ప్రాంత ప్రజలు గత కొన్ని దశాబ్దాలుగా సురక్షితమైన తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామానికి సరైన రహదారి లేకపోవడం వల్ల బోర్ రిగ్ వాహనం గ్రామంలోకి చేరలేని పరిస్థితి నెలకొంది. దీంతో తాగునీటి సమస్య సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా కొనసాగింది. గ్రామంలో నెలకొన్న ఈ సమస్యను తెలుసుకున్న వేటమామిడి గ్రామానికి చెందిన బేస్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ బి. డానియల్ సందీప్ గ్రామాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించిన సంస్థ వెంటనే చర్యలు చేపట్టింది.మొదటగా బోర్ రిగ్ గ్రామంలోకి చేరేందుకు జేసీబీ యంత్రంతో తాత్కాలిక రహదారి ఏర్పాటుచేశారు. అనంతరం గ్రామంలో బోర్‌వెల్ తవ్వించి తాగునీటి సదుపాయాన్ని కల్పించారు. దీని ద్వారా ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించింది. ఈ కార్యక్రమంలో బేస్ సంస్థ సిబ్బంది దేవిడ్, ధనా సందీప్ స్థానిక ప్రజల సహకారంతో పనులు నిర్వహించారు. గ్రామస్థులు లక్ష్మణ్ మాస్టర్, బంతిరాజు తదితరులు ముందుండి సహకరించడంతో జేసీబీ యంత్రంతో రహదారి సిద్ధం చేసి బోర్ రిగ్‌ను గ్రామంలోకి తీసుకెళ్లి బోర్‌వెల్ తవ్వడం సాధ్యమైంది. బోర్‌వెల్ ద్వారా గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందుబాటులోకి రావడంతో గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. గ్రామ సమస్యను గుర్తించి పరిష్కారం చూపిన బేస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవల బేస్ స్వచ్ఛంద సంస్థ పోలవరం జిల్లాలో అనేక గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించే చర్యలు చేపట్టింది. గత నెలలోనే జిల్లాలో మొత్తం 24 బోర్‌వెల్‌లు తవ్వించి పలుచోట్ల గ్రామాలకు తాగునీటి సదుపాయం కల్పించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.

## జగ్గంపేట సీఐని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ముసిరెడ్డి నాగేశ్వరరావు




**కాకినాడ జిల్లా జగ్గంపేట మార్చి 10:** జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన బి తిరుపతి రావును సోమవారంమర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కాట్రావులపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముసిరెడ్డి నాగేశ్వరరావు ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గండేపల్లి, కిర్లంపూడి పోలీస్ స్టేషన్ లకు సబ్ ఇన్స్పెక్టర్ గా సమర్థవంతంగా పనిచేసి మళ్లీ సర్కిల్ ఇన్స్పెక్టర్ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ లా అండ్ ఆర్డర్ ను కాపాడుతూ సర్కిల్ పరిధిలో సమర్థవంతంగా పనిచేయగల సత్తా ఉన్న పోలీస్ అధికారిగా తిరుపతిరావు మరింత పేరు తెచ్చుకోవాలని, అసాంఘిక కార్యక్రమాల పైన, జూదాల పైన, మాదకద్రవ్యాల పైన ఉక్కు పాదం మోపి ప్రజలలో మరింత పేరు తెచ్చుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట సబ్ ఇన్స్పెక్టర్ టీ. రఘునాథరావు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్,రూ.32.40 లక్షల విలువ గల బంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం




**ఆలమూరు,మార్చి 10(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం,ఆలమూరు పోలీసు స్టేషన్ పరిధిలో రాత్రి వేళల్లో తాళం వేసివున్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల అంతరాష్ట్ర దొంగల ముఠాను ఆలమూరు పోలీసులు అరెస్ట్ చేసి భారీ ఎత్తున బంగారం, వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా (ఐపీఎస్) వివరాలు వెల్లడించారు. గత ఫిబ్రవరి 14న పెనికేరు గ్రామానికి చెందిన జుత్తుక లక్ష్మీ పార్వతి అనే మహిళ ఫిర్యాదు మేరకు ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కాగా, పోలీసులు దర్యాప్తు చేపట్టి ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో కంచెర్ల జార్జ్ బెన్నీ (22), సన్నపు శ్రీ చరణ్ (20) ఇద్దరూ ఆలమూరు మండలం పెదపళ్ళ గ్రామానికి చెందినవారు కాగా, ఉండుర్తి ఆనంద్ కుమార్ (22) కపిలేశ్వరపురం మండలం తాతపూడి గ్రామానికి చెందినవాడు. నిందితుల వద్ద నుండి పోలీసులు 203.650 గ్రాముల బంగారం, 765 గ్రాముల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకోగా వాటి మొత్తం విలువ సుమారు రూ.32,40,000/లు ఉంటుందని అంచనా వేశారు. నిందితులలో ఒకరైన జార్జ్ బెన్నీపై గతంలో ఆలమూరు, రావులపాలెం పోలీస్ స్టేషన్లలో దొంగతనం మరియు గంజాయి కేసులు నమోదై ఉండగా, ఆనంద్ కుమార్‌పై కూడా గంజాయి కేసు ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఆపరేషన్‌ను సమర్థవంతంగా నిర్వహించిన కొత్తపేట డిఎస్పీ సుంకర మురళీ మోహన్, రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్, అమలాపురం సిసిఎస్ సిఐ గజేంద్ర కుమార్, ఆలమూరు ఎస్సై నరేష్ మరియు వారి బృందాన్ని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ప్రత్యేకంగా అభినందించారు.

## జేజేలు గురువు ఆధ్వర్యంలో శ్రీ వనదుర్గ అమ్మవారి ఆలయ 8వ వార్షికోత్సవ వేడుకలు

--8 వ వార్షికోత్సవం సందర్భంగా భారీ అన్నసమారాధన




**కిర్లంపూడి,(అఖండభూమి న్యూస్ మార్చి 10):** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలోని వీరవరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ వనదుర్గ అమ్మవారి 9వ వార్షికోత్సవాన్ని జేజేలు గురువు ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించి భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా సోమవారం అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారికి భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు,అభిషేకాలు చేసారు.వీరవరం గ్రామంతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ సందర్భంగా జేజేలు గురువు మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే మహిమ కలిగిన వనదుర్గ అమ్మవారి కరుణ కటాక్షాలు భక్తులందరిపై ఉండాలని కోరారు.భక్తి విశ్వాసాలతో అమ్మవారిని ఆరాధిస్తే జీవితంలో శుభఫలితాలు కలుగుతాయని ఆయన తెలిపారు.ఆలయ పురోహితులు సూర్య దత్త శర్మ, మోహన్ దత్త శర్మలు మాట్లాడుతూ వరుసగా 9 వారాలు భక్తిశ్రద్ధలతో వనదుర్గ అమ్మవారిని పూజిస్తే సంతాన ప్రాప్తి కలిగి,కోరిన కోర్కెలు నెరవేరుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కర్రి శ్రీను,చింతల సత్యాలు,చింతల విజయ్,కర్రి సాయి,అంబాసల దొరబాబు,మరోతి వీరస్వామి,పుర్రె రాంపండు,దంటా సుబ్బారావు ,మర్రి సుబ్బారావు,వెలుగుల సూరిబాబు,దంటా సూరిబాబు,అంబాసల యువరాజు,సిరిపురపు రామశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారి దేవాలయ పున... ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం




**నర్సీపట్నం మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** నర్సీపట్నంలో దేవాదాయ ధర్మదాయ శాఖ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ నూకాంబిక అమ్మవారి దేవాలయ పున.... ప్రతిష్ట.. కలస స్థాపన మహోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభం అయ్యాయి ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు కుటుంబ సభ్యులు పాల్గొని పూజలు నిర్వహించారు మొదటి రోజు కార్యక్రమాల్లో భాగంగా యాగశాల ప్రవేశము.. విగ్నేశ్వర పూజ.. పుణ్యాహవాచనం.. పంచగవ్యం అఖండ దీపారాధన తదితర విశేష క్రతులను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు మహోత్సవాలు తదుపరి రోజుల్లో వివిధ ధార్మిక కార్యక్రమాలతో కొనసాగుతున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు

## జిల్లాస్థాయి వ్యాసరచన పోటీల్లో జికే విద్యార్థిని ప్రతిభ

ఎస్పీ కృష్ణారావు చేతుల మీదుగా బహుమతి అందుకున్న హెప్సీబా



**మాచవరం మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని నరసరావుపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలో పల్నాడు జిల్లాలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు .ఈ వ్యాసరచన పోటీల్లో ఎస్సే రైటింగ్ కాంపిటీషన్లో మాచవరం జీకే పబ్లిక్ స్కూల్ చెందిన 9వ తరగతి విద్యార్థి రాధారపు హెప్సీబా కు మూడవ బహుమతి లభించింది. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా ఎస్పీ కృష్ణారావు చేతుల మీదుగా హెబ్సిబాకు ప్రశంసా పత్రం మెమొంటో షీల్డ్ అందజేశారు ఈ సందర్భంగా పల్నాడు జిల్లాస్థాయిలో మూడో వ బహుమతి సాధించిన హెప్సీబాను జీకే విద్యాసంస్థల డైరెక్టర్ గంధం చెన్నకేశవులు విద్యాసంస్థల ప్రిన్సిపాల్ శ్యామ్ కుమార్ ఉపాధ్యాయులు లక్ష్మీపతి తల్లిదండ్రులు అభినందించారు. అలాగే మాచవరం మండలంలోని పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు కూడా హెప్సీబా ను అభినందించారు

అఖండ భూమి


బుధవారం 11-03-2026

## ప్రత్యేక తరగతుల తో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి: తాసిల్దార్ సిహెచ్ పద్మావతి



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, మార్చి 10, (అఖండ భూమి న్యూస్)** విద్యార్థిని, విద్యార్థులుకు ప్రభుత్వం కల్పించిన ప్రత్యేకత తరగతుల శిక్షణ ద్వారా పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని తాసిల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. జిల్లాలోని ఎనిమిది మండలాల్లోని వివిధ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి లో వెనుకబడిన 160 మంది విద్యార్థిని -విద్యార్థులకు గుల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత నెల రోజులుగా ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈనెల 16వ తేదీన పదో తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మంగళవారం శిక్షణ పొందిన విద్యార్థులు అందరికీ ప్రత్యేక పరీక్ష నిర్వహించి తద్వారా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, ఎస్ఐ టి అనిల్ కుమార్. బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులందరికీ పరీక్ష వ్రాసేందుకు ప్యాడ్లు , పెన్సిల్లు, పెన్నులు, తదితర వస్తువులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో ఎంఈఓ లు లాజర్ ,నవీన్ కుమార్ పాఠశాల అధ్యాపక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లైబ్రేరియన్ పోస్టులు విడుదల చేయాలి ని.గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర కు వినతి!



**పత్తికొండ అఖండ భూమి న్యూస్ మా ర్చి10:** రాష్ట్ర వ్యాప్తంగా గ్రంథాలయాల లోల ఖాళీగా ఉన్న లైబ్రేరియన్ పోస్టుల ను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తీ చేసేం దుకు చొరవ చూపాలని ఏపీ లైబ్రేరియ న్ జేఏసీ జిల్లా నాయకులు యు.నాగ రాజు,జె.రామాంజనేయులు కోరారు. మంగళవారం పత్తికొండ పట్టణంలోని ప్ర భుత్వ డిగ్రీ కళాశాల దగ్గర ఉన్న గ్రంధా లయాన్ని పరిశీలించేందుకు వచ్చిన చై ర్మన్ తుగ్గలి నాగేంద్రకు జేఏసీ నాయకు లు వినతి పత్రం అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.రాష్ట్ర వ్యా ప్తంగా లైబ్రేరియన్ కోర్సులు చేసిన లక్ష లాది మందిని నిరుద్యోగులు ఉన్నారని, గత కొన్ని సంవత్సరాలుగా లైబ్రేరియన్ పోస్టులు విడుదల చేయడం లేదని వా రు తెలిపారు.కూటమి ప్రభుత్వం ము ఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,విద్యా శాఖ మంత్రి నారాలోకేష్ గ్రంధాలయ పోస్టులను భర్తీ చేసి గ్రంథాలయాల అ భివృద్ధి చేస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కావున రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న గ్రంథా లయాల పోస్టులను భర్తీ చేసేందుకు చొరవ చూపాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు షేక్షావలి,రిటైర్డ్ గ్రంథాలయ అధికారి రా మ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తఎల్లవరం గ్రామ పంచాయతీని సందర్శించిన ఎంపీడీవో శ్రీనివాసరావు

సర్వేలు, అభివృద్ధి పనులపై పరిశీలన -- పాడై ఉన్న నుయ్యిపై చర్యలకు ఆదేశాలు







**గొలుగొండ మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కొత్తఎల్లవరం గ్రామ పంచాయతీని మంగళవారం ఎంపీడీవో శ్రీనివాసరావు సందర్శించారు. గ్రామంలో జరుగుతున్న యూనిఫైడ్ ఫ్యామిలీ బెనిఫిట్ సర్వేను పరిశీలించి, పనులు సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. అలాగే విజీ జీరామ్ జీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను తనిఖీ చేసి, వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సర్పంచ్ కుమారుడు కొల్లి కృష్ణకు తెలిపారు. ఇక రాజుపేట గ్రామానికి చెందిన కన్నూరు సత్యనారాయణ పీజీఆర్ఎస్ ద్వారా కలెక్టర్‌కు చేసిన ఫిర్యాదు మేరకు గ్రామంలో పాడై ఉన్న నుయ్యి విషయంపై కూడా ఎంపీడీవో విచారణ జరిపారు. సమస్యను ప్రత్యక్షంగా పరిశీలించిన అనంతరం అవసరమైన చర్యలు తీసుకోవాలని పంచాయతీ అభివృద్ధి అధికారికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండ శాఖ గ్రంథాలయమును తని ఖీ చేసిన గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర.



**పత్తికొండ అఖండ భూమి న్యూస్ మా ర్చి10:** పత్తికొండ శాఖ గ్రంధాలయము నుజిల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు తుగ్గలి నాగేంద్ర మంగళవారం తనిఖీ చేశారు ఈ సందర్భంగా భవనాన్ని పరి శీలించి రికార్డులను పరిశీలించి సంతృ ప్తి వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఉగాది జాబ్ కాలండర్ ద్వారా గ్రంధాలయ సంస్థలో ఉన్న ఖాళీ లను భర్తీ చేసేందుకు కృషి చేస్తామని గ్రంథాలయ సెస్సు చట్టపరంగా ఇంటి ప న్నులో 8 శాతం గ్రంథాలయ సెస్సును స్థానిక సంస్థల నుండి చట్టపరంగా వ సూలు చేస్తామని తెలిపారు పారిశ్రామిక నిధులతో గ్రంథాలయాలను అభివృద్ధి చేస్తాము డిజిటలైజేషన్ చేస్తామని తె లిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ కార్యదర్శి కాటం ప్రకాష్ ఇ న్చార్జి లైబ్రరియన్ విశ్వనాథ్ రెడ్డి.టిడిపి నాయకులు తిమ్మయ్య చౌదరి.తదితరు లుపాల్గొన్నారు అనంతరం విశ్రాంత గ్రం థాలయాధికారి ఎస్ రామ్ కుమార్ జి ల్లా గ్రంధాలయ సంస్థ అధ్యక్షులు తుగ్గ లి నాగేంద్ర ను పూలమాలవేసి సత్కరిం చారు ఈ సందర్భంగా ఉద్యోగుల జీతా లు 010 పద్దు ద్వార ఇప్పించాలని విన తి పత్రం సమర్పించారు .

## పాతకృష్ణదేవిపేటలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం

-పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని అప్పన దొరబాబు పిలుపు



**గొలుగొండ మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం పాతకృష్ణదేవిపేట గ్రామంలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. పార్టీ బలోపేతం లక్ష్యంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ సీనియర్ నాయకుడు అప్పన దొరబాబు ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ నమోదును పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అద్దేపల్లి గణేష్, దుంపలపూడి సహదేవుడు, ఈర్ని చిన్ని, నారాయణరావు, మారిశెట్టి రాజా తదితరులు పాల్గొని సభ్యత్వాలను నమోదు చేశారు. గ్రామస్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని జనసేన సభ్యత్వం తీసుకున్నారు.

## గొలుగొండ కేజీబీవీ పాఠశాలలో మహిళా దినోత్సవ వేడుకలు

-మహిళల పాత్ర సమాజ అభివృద్ధికి మూలస్తంభం -- జక్కు నరసింహమూర్తి



**గొలుగొండ మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం కేజీబీవీ పాఠశాలలో ప్రజా సంకల్ప వేదిక--ఆర్టీఐ రాష్ట్ర అధ్యక్షుడు జక్కు నరసింహమూర్తి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని, మహిళ మాతృమూర్తిగా కుటుంబాన్ని మరియు సమాజాన్ని ముందుకు నడిపించే శక్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జ్ ఎస్.ఓ భాను మరియు అకౌంటెంట్లను సన్మానించారు. అలాగే పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లకు బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాము మాస్టర్, హ్యూమన్ రైట్స్ జిల్లా కార్యదర్శి నెల్లూరి చిరంజీవి, అల్లూరి జిల్లా సభ్యుడు డి. సింహాచలం, రాష్ట్ర హ్యూమన్ రైట్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉల్లి తలుపులు, దుల్లా వీరబాబు, ఐసీడీఎస్ సిబ్బంది కిరణ్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజమండ్రి బొల్లినేని ఆసుపత్రిలో కల్తీ పాల బాధితులను పరామర్శించిన వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాన భరత్.

మాజీ ఎంపీ మార్గాని భరత్ కామెంట్స్....






**రాజమహేంద్రవరం; అఖండ భూమి;** రాజమండ్రిలో కూటమి నేతల తీరు ఆకతాయితనంగా ఉంది నాటకాలు వేయడానికి టైం ఉంది కానీ... చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్, మంత్రి సత్య కుమార్ గాని కల్తీ పాల బాధితుల గురించి పట్టించుకునే పరిస్థితి లేదా దీన్నో యాక్సిడెంట్ గా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు బాధితుల శాంపిళ్ళు నేషనల్ ఫోరెన్సిక్ లేబరేటరీకి ఎందుకు పంపలేదు ఈ వ్యవహారాన్ని సిబిఐకి అప్పగించాలి అప్పుడే నిజానిజాలు వెల్లడవుతాయి పోలీసులు అన్ని రకాలుగా దర్యాప్తు జరపాలి 160 లీటర్ల పాలు తీసుకొస్తే 20 కుటుంబాలు మాత్రమే ఎందుకు ఎఫెక్ట్ అయ్యాయి పాలలో యూరియా కలిసిందా... ఫార్మాలిన్ కలిసిందా... గిట్టని వాళ్లు ఏమైనా పురుగుల మందు కలిపారా... అన్న విషయాలు ఇప్పటివరకు స్పష్టం కాలేదు బాధిత కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉంది ఈ ఘటనలు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో వైయస్ జగన్ మిల్క్ ప్రొక్యూర్ మెంట్ యాక్ట్ తీసుకొచ్చారు... ఆ చట్టాన్ని ఎందుకు ఇంప్లిమెంట్ చేయడం లేదు.. చిన్నారులు సైతం మృతువుతో పోరాడుతున్నారు మీ కుటుంబంలోనే ఇటువంటి ఘటనలు జరిగితే ఇలాగే ప్రవర్తిస్తారా... పురుగుల మందు తీసుకుని ఎలా తీవ్ర అనారోగ్యం ఎదుర్కొంటారో అటువంటి పరిస్థితులు ఇక్కడ కనిపిస్తున్నాయి ల్యాబ్ నుంచి రిపోర్టు రావడానికి వారాలు ఎందుకు పడుతుంది...ప్రభుత్వం హైడ్రామా ఆడుతోంది... ఈ ఘటన జరిగిన తర్వాత హెరిటేజ్ అడ్వర్టైజ్మెంట్లు విపరీతంగా పెంచింది ఈ ఘటనను కూడా వ్యాపారం కోసం వాడుకుంటున్నారు... ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత అన్నీ కల్తీయే..... చంద్రబాబు హయాంలో తిరుమల లడ్డుకు సంబంధించి ఘీ ఫ్లేవర్ ఎన్ హ్యాన్సర్స్ కొన్నారు... అది కల్తీ కాదా... బాధిత కుటుంబాలకు 25 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలి.. ఈ వ్యవహారంపై హైకోర్టును ఆశ్రయిస్తాం... తనికీల గురించి ప్రశ్నిస్తేఫుడ్ సేఫ్టీ అధికారులు మాకు స్టాఫ్ లేరని చెప్పడం దారుణం ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ రుడా చైర్మన్ రౌతు సూర్య ప్రకాశరావు, పార్టీ నాయకులు శ్రేణులు పాల్గొన్నారు

## పాఠశాల అభివృద్ధికి,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు కృషి చేస్తా

పాకనాటి గౌతమ్ రాజ్



**యర్రగొండపాలెం, మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం నాడు యర్రగొండపాలెం పట్టణంలోని ఎంపీ యూపీ స్కూల్‌ను ఏపీ ఎస్సీ కమిషన్ మెంబర్ డా.పాకనాటి గౌతమ్ రాజ్ సందర్శించారు.విద్యార్థులకు అందుతున్న కనీస సౌకర్యాల పట్ల జనసేన పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ మరియు ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ సభ్యులు డా.పాకనాటి గౌతమ్ రాజ్ ప్రత్యేక దృష్టి సారించారు.ఆయన యర్రగొండపాలెంలోని ఎంపీ యూపీ (ఎంపీ యూపీ) పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి,క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పరిశీలించారు.?నేరుగా విద్యార్థులతో మాట్లాడి భోజనం మరియు వసతులపై ఆరా తీశారు.ఈ సందర్భంగా గౌతమ్ రాజ్ మధ్యాహ్న భోజనం ప్రతిరోజూ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెడుతున్నారా అనే పాలు విషయాలు విద్యార్థులతో మాట్లాడారు.అనంతరం స్కూల్ బిల్డింగ్ తరగతి గదుల పరిస్థితి,వర్షం పడితే ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అన్న అంశాలను పర్యవేక్షించారు.పారిశుధ్యం విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా బాత్రూములు మరుగుదొడ్ల నిర్వహణ ఎలా ఉంది,నీటి సౌకర్యం సక్రమంగా అందుతుందా లేదా అని ఆరా తీశారు.అనంతరం ఆయన పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అసౌకర్యం కలగకూడదని ఆయన పేర్కొన్నారు.ఏవైనా లోపాలు ఉంటే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.పాఠశాల అభివృద్ధికి,విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తమ వంతు కృషి ఎప్పుడూ ఉంటుందని డా.పాకనాటి గౌతమ్ రాజ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.వీరి వెంట ఆర్ డి ఓ పెంచేల ప్రభాకర్,సోషల్ వెల్ఫేర్ డి డి లక్ష్మా నాయక్,మండల తహసీల్దార్ మంజునాథ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేణుతల కాటమరాజు తిరునాళ్లకు బోడ రామచంద్ర యాదవ్ రాక

వేణుతల కాటమరాజు తిరునాళ్లకు బిసివై పార్టీ అధినేత బోడ రామచంద్ర యాదవ్ రాక -- బిసివైపార్టీ ఆధ్వర్యంలో భారీ ఎలక్ట్రికల్ ప్రభల ఏర్పాటు!




Scanned with OKEN Scanner

**యర్రగొండపాలెం మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని స్వామి వార్ల తిరునాళ్ళ మహోత్సవం ఈ ఏడాది అత్యంత వైభవంగా జరగనుంది. మార్చి 18వ తేదీన నిర్వహించనున్న ఈ జాతరకు రాష్ట్ర నలుమూలల నుంచే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు తరలిరానున్నారు. ఈ పవిత్ర మహోత్సవానికి బిసివై పార్టీ జాతీయ అధ్యక్షులు బోడ రామచంద్ర యాదవ్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారు.

**బిసివై పార్టీ ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ ప్రభలు:** ఈ ఏడాది తిరునాళ్లలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ఎలక్ట్రికల్ ప్రభలను బిసివై పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయాలని పార్టీ నిర్ణయించింది. బోడ రామచంద్ర యాదవ్ గారి పర్యవేక్షణలో అత్యంత దేదీప్యమానమైన కాంతులతో ఈ ప్రభలు భక్తులకు కనువిందు చేయనున్నాయి. రామచంద్ర యాదవ్ గారు స్వయంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకోనున్న నేపథ్యంలో, వారి అభిమానులు మరియు బిసివై పార్టీ శ్రేణులు , ఎర్రగొండపాలెం నియోజకవర్గ బీసీవై పార్టీ ఇన్చార్జి ఆత్మ రాములు, భారీ ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## మాచవరం మండలంలో కంది కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాము. ఏవో రామమ్మ



**మాచవరం మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో అన్ని గ్రామాల రైతులకు శుభవార్త చెప్పింది మాచవరం మండలంలో కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని మండల వ్యవసాయ అధికారి రామమ్మ మంగళవారం తెలిపారు. మార్క్ ఫెడ్ ద్వారా ఈ కందులను కొనుగోలు చేయడం జరుగుతుంది ప్రభుత్వ మద్దతు ధర క్వింటాకు 8 వేల రూపాయల మద్దతు ధర ఉంటుందని అలాగే 12% తేమ కలిగి ఉండాలని ,గోనె సంచులు ట్రాన్స్పోర్ట్ ప్రభుత్వమే భరిస్తుంది అన్నారు.రైతులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.అలాగే తమ రైతులు తమ పేర్లను ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో తమ సిబ్బందిని సంప్రదించి సీఎం యాప్ లో రిజిస్టర్ చేయించుకోవాలని వ్యవసాయ అధికారి రామమ్మ కోరారు. మాచవరం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో రవి ఈ పంటలో నమోదు చేసుకున్న రైతుల జాబితాను అన్ని గ్రామ రైతు సేవా కేంద్రాల్లో ప్రదర్శించడం జరిగిందని ఈనెల 14వ తేదీ వరకు రైతులు నమోదు చేసుకున్న పంట వివరాలు ఏమైనా అభ్యర్థనలు ఉన్న ఎడల రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి రాతపూర్వకంగా గ్రీవెన్స్ అర్జీలను అందజేయాలన్నారు

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎరిక్షన్ బాబు - 10 లక్షలతో సిమెంట్ రోడ్డు నిర్మాణం - హర్షం వ్యక్తం చేసిన ప్రజలు




**యర్రగొండపాలెం, మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం మండలంలోని గుర్రపుశాల గ్రామంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు 10 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డుకు పనులను ప్రారంభించారు. గతంలో ఎరిక్షన్ బాబు ఆ ప్రాంతంలో పర్యటించినప్పుడు అక్కడి ప్రాంత ప్రజలకు సిమెంట్ రోడ్డు వేయిస్తానని ఎరిక్షన్ బాబు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం ఈ రోజు సిమెంట్ రోడ్డు ను వేయించి మాట నిలబెట్టుకున్నారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు ఎరిక్షన్ బాబు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోక శివయ్య పిట్టమల్ల బొర్రయ్య దూదేకుల జాన్ జింకల గురవయ్య దూదేకుల నడిపి తంగెళ్లు మాజీ గ్రామ ప్రధాన కార్యదర్శి సింగారపు చెన్నయ్య పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులు. ప్రిన్సిపల్ వెంకట నరసయ్య




**మాచవరం మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పల్నాడు జిల్లా పిడుగురాళ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్కిల్ హబ్ శిక్షణ తరగతులు ఈనెల 11వ తేదీ నుండి నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ వెంకట్ నరసయ్య మంగళవారం తెలిపారు అలాగే స్కిల్ హబ్ కోఆర్డినేటర్ పాపసాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు ఉపాధి కల్పన లక్ష్యంగా ఫీల్డ్ టెక్నీషియన్ కంప్యూటర్ అండ్ పెరి పెరల్స్ కోర్సుల్లో మూడు నెలల పాటు నాన్ రెసిడెన్షియల్ విధానంలో ఉచిత శిక్షణ అందజేస్తామన్నారు. ముందుగా రిజిస్టర్ చేసుకున్న అభ్యర్థులు బుధవారం నుండి జూనియర్ కళాశాలలో నిర్వహించే క్లాసులకు హాజరు కావాలన్నారు

## నాతవరంలో రేపు ఉచిత హెచ్‌పీవీ టీకా పంపిణీ ప్రారంభం




**మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** గర్భాశయ ముఖ క్యాన్సర్ నివారణకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత హెచ్‌పీవీ (హ్యూ) టీకా కార్యక్రమం మార్చి 11 ఉదయం 9.30 గంటలకు నాతవరం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమాన్ని మండల ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులు లాంఛనంగా ప్రారంభించనున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సుమారు పది వేల రూపాయల వరకు ఖర్చయ్యే ఈ విలువైన 'గార్డసిల్-4' వ్యాక్సిన్‌ను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు నిండని బాలికలకు మాత్రమే ఈ టీకాను ఒకే డోసులో ఎడమ చేతికి ఇస్తారు. రాబోయే మూడు నెలల పాటు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ఈ పంపిణీ కొనసాగుతుందని అధికారులు వెల్లడించారు. టీకా వేయించుకునే బాలికలు ఖాళీ కడుపుతో రాకూడదని, తప్పనిసరిగా అల్పాహారం తీసుకున్న తర్వాతే రావాలని వైద్యశాఖ సూచించింది. ఆధార్ లేదా ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఆభా) ద్వారా వివరాలను నమోదు చేసి, తల్లిదండ్రుల అనుమతితోనే ఈ టీకాను అందిస్తారు. ఇంజెక్షన్ వేసిన తర్వాత ప్రతి బాలికను 30 నిమిషాల పాటు వైద్యుల పర్యవేక్షణలో ఉంచుతారు. టీకా వేసిన చోట స్వల్ప నొప్పి లేదా జ్వరం వంటి సాధారణ లక్షణాలు ఉండవచ్చని, దీనిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు స్పష్టం చేశారు. గర్భిణీలు, తీవ్ర అనారోగ్యం లేదా అలెర్జీలు ఉన్నవారు ఈ టీకాకు అర్హులు కారు. ఈ సువర్ణ అవకాశాన్ని అర్హులైన బాలికలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రజాప్రతినిధులు , అధికారులు పిలుపునిచ్చారు.

## మిర్చి రైతులకు నష్టాల ఘాటు దిగిపోయిన మిర్చి ధరలు



**మాచవరం మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలంలో ఈ సంవత్సరం ఎక్కువ మంది రైతులు మిర్చి పంటను సాగు చేశారు అయితే రైతుకు ఆశించిన దాని కంటే అధిక సంఖ్యలో మిర్చి దిగుబడి వచ్చింది జనవరి ఫిబ్రవరి మాసంలో మిర్చి ధర 20,000 నుండి 25 వేల రూపాయలు క్వింటా ధర పలికింది కానీ మార్చి నెలకొచ్చేసరికి మిర్చి ధర పూర్తిస్థాయిలో పడిపోయి రైతులకు నష్టాల ఘాటు మిగిలింది. దీనికి తోడు మిర్చి పంటలో తెగుళ్లు తోడవడంతో పంటలు కోసిన అనంతరం కళ్ళల్లో ఆరే పెట్టే సమయంలో అవి కాస్త తెల్ల కాయలుగా మారిపోతున్నాయని దీంతో ఈ మిర్చిని మార్కెట్ తీసుకువెళ్తే దళారులు ఇష్టానుసారమైన రేట్లు చెబుతున్నారని దీంతో రైతు నష్టపోతున్నారని వాపోతున్నారు నిత్య రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మిర్చి పంటకు మద్దతు ధర ఇవ్వాలని రైతుల కోరుతున్నారు

## ప్రతిపాటి సహకారంతో పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నాం మున్సిపల్ డిఈ.అబ్దుల్ రహీం



**చిలకలూరిపేట మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సహకారంతో చిలకలూరిపేట పట్టణ ప్రజలుకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని మున్సిపల్ డి.ఈ.అబ్దుల్ రహీం తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాగార్జున సాగర్ జలాశయం నుంచి కేవలం త్రాగునీటి అవసరాలకు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు నీరు విడుదల చేసారని... ఆ నీరు.. చిలకలూరిపేట మంచి నీటి చెరువు లకు నేడు చేరుకున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రెండు చెరువులకు నీటిని నింపుతున్నామని మార్చి ,ఏప్రిల్, మే నెల వేసవి కాలంలో పట్టణ ప్రజలకు తాగు నీటి ఎద్దడి ఉండదని నిరంతరం 24 గంటలు మంచినీటి సరఫరాను పరివేక్షిస్తున్నామని పైప్ లైన్ లీకులు ఏర్పడి నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడిన యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు,పుర ప్రజలు తాగునీటి సరఫరాలో ఏమైనా అంతరాయం కలిగిన మీ ప్రాంతాల్లో పైపు లైన్లు లీకులు ఏర్పడిన వెంటనే మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీహరిబాబు దృష్టికి కానివ్వండి లేదా నా దృష్టికి కానీ తీసుకురావాలని మున్సిపల్ డిఈ అబ్దుల్ రహీం పుర ప్రజలను కోరారు అంతేకాకుండా పుర ప్రజలు నీటిని కాచి వడపోసి త్రాగలని నీటిని వృథా కాకుండా జాగ్రత్తగా వాడుకోవాలని సూచనలు చేశారు

## ప్రయాణికుల సౌకర్యార్థం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం : అఖండ భూమి;** ప్రయాణికుల సౌకర్యం కోసం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్టు రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో భవానీ ఛారిటబుల్ ట్రస్టు మరియు పరమేశు బయో టెక్ సంయుక్త ఆధ్వర్యంలో 6,00,000 లక్షలతో ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్‌ను మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాజమహేంద్రవరం ఆర్టీసీ కాంప్లెక్స్ ఒక ముఖ్య ట్రాన్స్‌పోర్ట్ హబ్ అని, దూర ప్రాంతాల నుంచి విద్య కోసం విద్యార్థులు, వైద్యం ఇతర అవసరాల నిమిత్తం ప్రజలు ఇక్కడి వస్తుంటారని అన్నారు. కాంప్లెక్స్‌ను అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నారు ఆ శాఖ అధికారులు, సిబ్బందిని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అభినందించారు. ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఉన్నతాధికారులు, స్థానిక ఆర్టీసీ అధికారుల సహకారంతో తాగునీటి సౌకర్యాలు మెరుగుపరుస్తున్నారన్నారు. నగరంలో సుమారు 50,00,000 లక్షలతో 8 ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అల్లు రామలింగయ్య హోమియో కాలేజీ, గవర్నమెంట్ హాస్పిటల్, ఆర్టీసీ కాంప్లెక్స్ వంటి తదితర ప్రాంతాల్లో ప్రజల సౌకర్యం కోసం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఆయన కాంప్లెక్స్‌లోని బస్సుల వద్దకు వెళ్లి ఉచిత బస్సు ప్రయాణం గురించి విద్యార్థినులు, మహిళలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి ఇబ్బందులు, ఇంకా ఏమైనా సౌకర్యాలు కల్పించాలా అనే విషయాలను వారిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ముంపు మండలాల్లో గిరిజన సమస్యలపై ఎస్టీ కమిషన్ చైర్మన్ పర్యటన

**రంపచోడవరంనియోజకవర్గం, మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జి రెడ్డి ముంపు మండలాల పర్యటనలో భాగంగా పలు ప్రాంతాలను సందర్శించి గిరిజనుల సమస్యలను తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా ముందుగా భద్రాచలంలోని శ్రీ సీతారాములవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎటపాక మండలంలోని యువత శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడిన చైర్మన్ వారు, వారు అభ్యసిస్తున్న నైపుణ్యాల గురించి తెలుసుకున్నారు. శిక్షణలో ఉన్నత నైపుణ్యాలను సంపాదించి భవిష్యత్తులో స్వయం ఉపాధి సాధించడంతో పాటు తామే యజమానులుగా ఎదిగి మరికొంత మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఎటపాక మండలంలోని బొజ్జగుప్ప గ్రామాన్ని సందర్శించి గ్రామదేవతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత కూడా పాల్గొన్నారు. తరువాత నెల్లిపాకలో ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్నారు. తరువాత కూనవరం మండలంలోని



గురుకుల పాఠశాలను సందర్శించి విద్యార్థులతో సమావేశమయ్యారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని త్వరలో జరిగే పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్నానగది సదుపాయాలు సరిగా లేవని, గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల ఉద్యోగాలను శాశ్వతం చేయాలని కోరుతూ చైర్మన్‌కు వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా కూనవరం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం నిర్వహించి గిరిజనుల సమస్యలపై వినతులు స్వీకరించారు. ఆసుపత్రిలో వైద్యాధికారులు మరియు ఇతర



వైద్య సిబ్బంది అవసరం ఉందని స్థానికులు వివరించారు. ప్రస్తుతం రోజుకు సుమారు అరవై మంది బాహ్య రోగులు ఆసుపత్రికి వస్తున్నారని, తగిన సిబ్బంది ఉంటే వంద మందికి పైగా రోగులకు సేవలు అందించే అవకాశం ఉందని తెలిపారు. అదనంగా వైద్యాధికారులు మరియు రాత్రి కాపలాదారుని నియమించాలని కోరారు. ముంపు మండలాల పర్యటన పూర్తిచేసుకున్న అనంతరం చైర్మన్ సాయంత్రం తన నివాసానికి తిరిగి చేరుకున్నారు.

# జిల్లా రహదారులపై ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

**బ్లాక్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు తప్పనిసరి**

**బాలానగర్ ఫ్లైఓవర్ పనులు ఏప్రిల్ 15 నాటికి పూర్తి అయ్యే అవకాశం**

**మైనర్ డ్రైవింగ్, ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠిన చర్యలు**

**జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా**





**మహబూబ్‌నగర్, మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను తగ్గించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో పని చేసి అవసరమైన భద్రతా చర్యలను తక్షణమే అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా రహదారి భద్రతా కమిటీ సమావేశంలో జాతీయ, రాష్ట్ర రహదారులపై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షించారు. జిల్లాలోని ఎన్‌హెచ్--44, ఎన్‌హెచ్--167 జాతీయ రహదారులపై గుర్తించిన 25 బ్లాక్‌స్పాట్ల వద్ద హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, బారికేడ్లు ఏర్పాటు పనులపై కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువ భాగం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను 15 రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు తెలిపారు.

బాలానగర్ ఫ్లైఓవర్ పనులు వేగవంతం

బాలానగర్ మండలంలోని ఎన్‌హెచ్--44పై నిర్మాణంలో ఉన్న బాలానగర్ ఫ్లైఓవర్ పనుల పురోగతిపై సమీక్షించగా పనులు వేగంగా సాగుతున్నాయని, ఏప్రిల్ 15 నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని జాతీయ రహదారుల అథారిటీ (చీనా×) అధికారులు తెలిపారు.

పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలి

రంగారెడ్డిగూడ జంక్షన్, పోలేపల్లి రాజ్యు, మాచారం ఎక్స్ రోడ్ వద్ద రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు పనులు పెండింగ్‌లో ఉన్నాయని కలెక్టర్ ప్రస్తావించారు. ఈ పనులను కూడా 15 రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

నిర్మాణ పనుల ముందు పోలీసులకు సమాచారం

రాజాపూర్ జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టే అంశంపై చర్చించగా, బాలానగర్ వద్ద ఇప్పటికే పనులు కొనసాగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పోలీసు అధికారులు తెలిపారు. దీనిపై స్పందించిన కలెక్టర్, జాతీయ రహదారులపై నిర్మాణ పనులు ప్రారంభించే ముందు చీనా× అధికారులు పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వాలని సూచించారు.

రహదారులపై మరిన్ని భద్రతా చర్యలు

మిడ్జిల్ మండలంలోని మన్ననూర్ టోల్ ప్లాజా వద్ద పెద్ద పరిమాణంలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జడ్చర్ల--గంగాపూర్ రహదారిపై అవసరమైన చోట్ల రంబుల్ స్ట్రిప్స్, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని రోడ్లు-భవనాల శాఖకు సూచించారు.

ఎన్‌హెచ్--44పై ముదిరెడ్డి పల్లి వద్ద ప్రతిపాదిత అండర్‌పాస్ నిర్మాణంపై చీనా×, పోలీసు శాఖలతో కలిసి సంయుక్తంగా స్థల పరిశీలన చేసి సాధ్యతను పరిశీలించాలని కలెక్టర్ ఆదేశించారు. ముదిరెడ్డి పల్లి నుంచి పోలేపల్లి రాజ్యు ప్రాంతానికి వాహనాలు తప్పు దిశలో ప్రయాణించకుండా సర్వీస్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని సూచించారు.

**నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు**

మహబూబ్‌నగర్--కర్నూల్ జాతీయ రహదారిపై బూరెడ్డిపల్లి ఫ్లైఓవర్ పనులు కొనసాగుతున్న ప్రాంతాల్లో మరిన్ని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. మల్లెబోయినపల్లి, షెరిపల్లి, తాటిపర్తి, ఉడుపి కృష్ణ హోటల్ సమీపంలో రంబుల్ స్ట్రిప్స్, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, భూత్పూర్ జంక్షన్ వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జాతీయ, రాష్ట్ర రహదారులపై అవసరమైన చోట జీబ్రా క్రాసింగ్లు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

ట్రాఫిక్ ఉల్లంఘనలపై చర్యలు

గత నెలలో రవాణా శాఖ 45 వాహనాలను తనిఖీ చేసి 8 ఉల్లంఘన కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. ఆటోరిక్షాల్లో అధిక లోడింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు పేర్కొన్నారు.

పోలీసు అధికారులు మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు.

పాఠశాలల వద్ద షీ టీమ్స్ పర్యవేక్షణ

మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ వద్ద కొంతమంది మైనర్ బాలురు బైక్‌లపై వచ్చి విద్యార్థినులను వేధిస్తున్నారనే ఫిర్యాదు అందిందని కలెక్టర్ తెలిపారు. దీనిపై షీ టీమ్స్‌ను నియమించి పాఠశాలల వద్ద నిరంతర పర్యవేక్షణ చేయాలని పోలీసులకు ఆదేశించారు.

మహబూబ్‌నగర్ నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద కొత్త ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు విషయమై మున్సిపల్ అధికారులు స్పందిస్తూ వచ్చే వారం లోపు 10 నుంచి 15 కొత్త ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో ఇన్‌చార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జ్ డీపీవో వెంకటరెడ్డి, అడిషనల్ ఎస్పీ రత్నం, జిల్లా రవాణా అధికారి రఘు, ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంధ్య, మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామానుజుల రెడ్డి, చీనా× అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భూత్పూర్‌లో ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమం

**రాష్ట్ర అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది: ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

**మహబూబ్‌నగర్, మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ప్రగతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కింద చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం భూత్పూర్ మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రధాన రహదారులను శుభ్రపరచడం, డ్రైన్లలో పేరుకుపోయిన పూడికను తొలగించడం వంటి పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల యాక్షన్ ప్లాన్‌గా రూపొందించి ఐదు దశల్లో అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించడం ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 2న గ్రామసభలు, గ్రామస్థాయి కార్యక్రమాలు, ఏప్రిల్ 16న మండల స్థాయి కార్యక్రమాలు, మే 2న నియోజకవర్గ స్థాయి కార్యక్రమాలు, మే 22న జిల్లా స్థాయి కార్యక్రమాలు, జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు



నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి కోసం పరిశుభ్రత, ప్రజా ఆరోగ్యం, యువత అభివృద్ధి, క్రీడలు, విద్య, పిల్లల భద్రత, మత్తు పదార్థాలకు అడ్డుకట్ట, రైతు సంక్షేమం, వ్యవసాయం, మహిళల సాధికారత, పర్యావరణ పరిరక్షణ వంటి కీలక అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేసి ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. కాలనీలు, వీధులు పరిశుభ్రంగా ఉండేలా మున్సిపల్ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేయాలని, ప్రతి పౌరుడు కూడా పరిశుభ్రతను కాపాడటంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక





నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహప్రవేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల



**యాదగిరిగుట్ట మార్చి 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని రామాజిపేట గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారులు నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన లబ్ధిదారులు దోశెట్టి లలిత రామచంద్రయ్య గౌడ్ దంపతుల ఇందిరమ్మ గృహ ప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే అయిలయ్య ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి, గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు పట్టుబట్టాలు పెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమకు ప్రభుత్వం కల్పించిన



ఈ ఇల్లు తమ సొంతింటి కల నిజం కావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. తమ సొంతింటి కల నిజం చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని అన్నారు. ఇల్లు లేని పేదలకు గౌరవప్రదమైన జీవితం కల్పించడమే



ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రజల ఆశయాలను నెరవేర్చేందుకు ఎల్లప్పుడూ తనవంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.....

## ఘనంగా శ్రీ పెద్దమ్మ శ్రీ సుంకులమ్మ దేవర ఉత్సవాలు



**క్రిష్ణగిరి మార్చ్ 10 (అఖండ భూమి న్యూస్)** మండల పరిధిలోని బాపన దొడ్డి గ్రామంలో శ్రీ పెద్దమ్మ, శ్రీ సుంకులమ్మ అమ్మవార్ల దేవర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. మంగళవారం బాపన దొడ్డి గ్రామంలో గ్రామదేవతలైన శ్రీ పెద్దమ్మ, శ్రీ సుంకులమ్మ అమ్మవార్ల కు గత రెండు రోజులుగా వేద పండితులచే ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. దేవర ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి భక్తులు పెద్ద ఎత్తున బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవార్ల దేవర మహోత్సవాల సందర్భంగా గ్రామంలో బంధుమిత్రుల సందడితో పురవీధులు కిటకిటలాడాయి. గ్రామంలో నిర్వహించే పెద్ద దేవర ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై జి. కృష్ణమూర్తి తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

## షార్ట్ సర్క్యూట్ ప్రమాదంపై వెంటనే స్పందించిన విద్యుత్ శాఖ ఏడిఇ -విద్యుత్ స్తంభం ఏర్పాటుపై గ్రామస్తుల హర్షం



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, మార్చ్ 10, (అఖండ భూమి న్యూస్ )** మండలంలోని కామినేని వారి పాలెం గ్రామంలో అభయాంజనేయ స్వామి వారి ఆలయ పైకప్పు పై విద్యుత్ తీగలు గత రెండు రోజులుగా కొద్దిపాటి షార్ట్ సర్క్యూట్ పరిస్థితిని గ్రామస్తులు, హైకోర్టు అడ్వకేట్ పీటా రామన్ ద్వారా చెరుకుపల్లి లోని విద్యుత్ శాఖ ఏడిఈ సురేష్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. వెంటనే స్పందించిన ఏ డి ఈ సురేష్ ఏఈ పోతరాజు, సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని విద్యుత్ వైర్లు షార్ట్ సర్క్యూట్ కాకుండా, భవిష్యత్తులో సమస్య పునరావృతం కాకుండా విద్యుత్ స్తంభాన్ని వెంటనే నెలకొల్పి సమస్య ను పరిష్కరించారు. సమస్యపై విద్యుత్ శాఖ అధికారులు స్పందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఏ ఈ పోతురాజు. టిడిపి సీనియర్ నాయకులు పీటా వెంకటేశ్వర్లు, పీటా శ్రీను, పీటా రవీంద్రబాబు, న్యూటన్,. మేడిశెట్టి సూరి, బొలగాని రామారావు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విద్యా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు.




**ఆలమూరు,మార్చి 10(అఖండ భూమి న్యూస్):**ఆలమూరు మండలం కొత్తూరు శ్రీ విద్యా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అధినేత బొబ్బా ఆదినారాయణ సృష్టికి రూపం మహిళా అని మహిళా సాధికారతను కొనియాడారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రత్యేకత కలిగిన మహిళలు గురించి వారి కీర్తిని కొనియాడారు.ఈ సందర్బంగా మహిళ ఉపాధ్యాయులు అందరిని సన్మానించారు.

## జిల్లేడుబుడకలలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల పంపిణీ



**దేవనకొండ మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** జిల్లేడుబుడకల గ్రామంలో పొదుపు సంఘాల మహిళలకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన నిత్యవసర సరుకులను రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ పంపిణీ చేశారు. రసాయనాలు లేని ఆహారం పట్ల అవగాహన కల్పించడం మరియు మహిళా రైతులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ కార్యక్రమంలో ?కప్పట్రాళ్ల బొజ్జమ్మ రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్, పల్లె రాధమ్మ గ్రామ సంఘం అధ్యక్షురాలు, గౌతమి రైతు సాధికార సంస్థ ఎన్ ఎఫ్ ఎఫ్, వినోద్ విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్, ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, పొదుపు సంఘాల మహిళలు ఇటువంటి ఉత్పత్తులను వినియోగిస్తూ తోటి వారికి ఆదర్శంగా నిలవాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.

## మున్సిపల్ లో అమృత్ 2.0 చేపట్టిన నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**బెల్లంపల్లి మార్చి 09(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలో మంగళవారం అమృత్ 2.ా పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకు,ఇతర నిర్మాణ పనులను మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్,చంద్రయ్య పరిశీలించారు. ఆయనతో కలిసి బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి-రమేష్ బాబు,మున్సిపల్ కమిషనర్ సంపత్ లు ఉన్నారు.ఈ సందర్బంగా అదనపు కలెక్టర్ చంద్రయ్య మాట్లాడుతూ.. అమృత్ 2.ా పథకంలో భాగంగా చేపట్టిన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.అదేవిదంగా వేసవి కాలం దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అడా ప్రాజెక్ట్ నుంచి మిషన్ భగీరథ ద్వారా మంచి నీరు సరఫరా అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించిచరు...

## మున్సిపల్ సమస్యల పరిష్కారం కోసం కమిషనర్ కలిసినా బిజెపి కౌన్సిలర్ లు...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 10 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి పట్టణంలో బీజేపీ కౌన్సిలర్ లు ఉన్న వార్డు సమస్యలు పరిష్కరించాలని బీజేపీ కౌన్సిలర్ లు , నాయకులు మంగళవారం మున్సిపల్ కమిషనర్ ను కలిశారు. సమస్యల పరిష్కారం సమస్యలపై కమిషనర్ దాటవేత ధోరణి అవలంబించడం జరిగిందని ఆరోపించారు. అనంతరం బీజేపీ కౌన్సిలర్ లు మాట్లాడుతూ పట్టణంలో శానిటేషన్ లేబర్ హాజరు పట్టికలో ఉన్నప్పటికీ వారు వార్డులలో పని చేయటం లేదు అని అన్నారు. 8వ వార్డులో పని చేస్తున్నట్టు చెబుతున్న ఇందిర, 34 వ వార్డులో పని చేస్తున్నట్టు చెబుతున్న స్వప్న, 43 వ వార్డులో పని చేస్తున్నట్టు చెబుతున్న రాజేశ్వరి వీరు ఎవరు కూడా శానిటైజేష్ పని చేయటం లేదు అని వీళ్ళు హాజరు పట్టికలో మాత్రం రోజు పని చేస్తున్నట్టు హాజరు వేస్తున్నారని అన్నారు. ఏదైన నాయకుడి ఇంట్లో పని చేస్తున్నారా లేక అధికారి ఇంట్లో పని చేస్తున్నారా అని కమీషన్ ని ప్రశ్నించినా సరియైన సమాధానం ఇవ్వలేదని ఇలా ఏ డిపార్ట్మెంట్ గురించి అడిగిన సమాధానం ఇవ్వడం లేదని పూర్తిగా నిర్లక్ష్యపూరిత సమాధానం కమిషనర్ నుండి వస్తుందని అన్నారు. శానిటేషన్ లేబర్, వీధి దీపాలు, చెత్త సేకరణ బండి, చెత్త సేకరణ ట్రాక్టర్, దోమలు రాకుండా కొట్టే ఫాగ్ మిషన్, రాబోయే ఎండా కాలం కి సంబంధించి త్రాగు నీటి ప్రణాళిక వంటి అంశాలపై వారం రోజులలో పరిష్కార మార్గాలు చూపాలని మున్సిపల్ కమిషనర్ కి విన్నవించడం జరిగిందని, వారం రోజుల్లో పరిస్థితులు మారక పోతే బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## ముడుపులు తీసుకుని ఇండ్ల కేటాయింపు

హైకోర్టును ఆశ్రయించిన మహిళ...

మహిళ రాసిన లేఖను పిల్‌గా స్వీకరించిన హైకోర్టు....



**ములుగు మార్చి 10.(అఖండభూమి న్యూస్):** ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అక్రమాలు జరిగాయని ఓ మహిళ రాసిన లేఖను పిల్ గా భావిస్తూ, పిటిషన్‌ను హైకోర్టు విచారించింది. ఈ ఆరోపణలపై వివరణ ఇవ్వాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇండ్ల కేటాయింపులో ప్రజల నుంచి ముడుపులు స్వీకరించారనే అభియోగాల కేసులో కౌంటర్లు దాఖలు చేయాలని కోరింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, గృహ నిర్మాణశాఖ ముఖ్యకార్యదర్శి, కలెక్టర్, సీబీఐలకు నోటీసులు జారీ చేసింది. వివరాల్లోకి వెళ్తే ములుగు జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని, సీబీఐతో విచారణ జరిపించాలని వెంకటాపురం గ్రామానికి చెందిన వితంతువు తిప్పల సాయిభవాని హైకోర్టుకు లేఖ రాసింది. ఇల్లు కేటాయించాలన్న వినతిని అధికారులు పరిశీలించలేదని సదర్ మహిళా ఆరోపించింది, ప్రజల నుంచి రూ.50 వేల నుంచి లక్ష రూపాయల వరకు వసూలు చేసి, ఇండ్లు కేటాయించారని ఆ మహిళ లేఖలో పేర్కొంది. ఆ డబ్బుతో అధికారులు వడ్డీ వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించింది, దీనిపై సీబీఐతో విచారణ చేయించాలని ఆమె రాసిన లేఖను హైకోర్టు పిల్‌గా స్వీకరించింది. జస్టిస్ పి శ్యాంకోశీ, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావుతో కూడిన డివిజన్ బెంచ్ శుక్రవారం విచారించింది. అనంతరం విచారణను ఈనెల 30కి వాయిదా వేసింది.....

## కొరత లేదంటూనే వంట గ్యాస్ ధరల పెంపు

పెంచిన గ్యాస్ ధరలను వెంటనే ఉపసంహరించుకోవాలి....

సిపిఎం డిమాండ్....



**ఆత్మకూరు మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** దేశంలో సరిపడ చమురు, వంటగ్యాస్ నిల్వలు ఉన్నాయని, కొడతలేదని కేంద్ర ప్రభుత్వం చెబుతూనే వంటగ్యాస్ ధరలను పెంచి, పేద ప్రజలపై వారాలు వేయడం సరికాదని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ ఎం మండలంలోని కూరెళ్ల గ్రామంలో రోడ్డుపై వంట గ్యాస్ సిలిండర్తో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలపై ఆర్థిక భారాలు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన గ్యాస్ ధరలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాలు, వాణిజ్య శ్రీనగర్ రపై రెండింతల ధరల పెంపును సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ఉజ్వల పథకం లబ్ధిదారులను సైతం వదిలిపెట్టకుండా, గృహ అవసరాల గ్యాస్ వినియోగదారులపై 60 రూపాయలు పెంపు నిర్ణయాన్ని తప్పుపట్టారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ పై 114, 50 పైసలు పెంపు సైతం వినియోగదారులపైనే భారం పడుతుందని అన్నారు. పశ్చిమ ఆసియా వివాదం ఈ గ్యాస్ పెంపుకు కారణమని నరేంద్ర మోడీ ప్రభుత్వం సమర్థించుకోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ నిర్ణయం ముమ్మాటికి ట్రంప్ ప్రభుత్వ యుద్ధోన్మాదా విధానాలకు తలొగ్గిన మోడీ ప్రభుత్వం, దేశ ప్రయోజనాలను విస్మరిస్తూ, అమెరికా ప్రపంచ ఆధిపత్య విధానాలకు మోడీ ప్రభుత్వం సంసిద్ధత తెలుపుతుందని ఆరోపించారు. పెంచిన వంట గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, పొన్నం రాజమల్లు, వెంకటేష్, అంజయ్య, నరసింహ, నరేష్, రాజేష్, నవీన్, చందు, పొన్నం అండాలు, సునీత, తదితరులు పాల్గొన్నారు....

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్



**ఆలేరు మార్చి 10.(అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని క్రాంతి నగర్ లో మంగళవారం నాడు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్, వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లతో కలిసి విస్తృతంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కాలనీలోని పలు సమస్యల పరిష్కారం కోసం కాలనీవాసులు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆమె ప్రజలు ఇచ్చిన వినతిపత్రంపై స్పందించి, పరిశీలించిన అనంతరం సమస్యల పరిష్కారం కోసం అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తదనంతరం ముస్లింల పవిత్ర మాసమైన రంజాన్ ముగింపు సందర్భంగా మంతపురి రోడ్డులో గల ఈద్గా వద్ద ఉన్న గడ్డి, కలుపు మొక్కలను తొలగింపు పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పాశికంటి సంపత్, జూకంటి సంపత్, కాలనీవాసులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## కాలికుంటు (ఎఫ్ ఎం డి) వ్యాధి నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 10 (అఖండ భూమి న్యూస్);** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం మాచారెడ్డి మండలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ప్రారంభించారు. కామారెడ్డి జిల్లాలో పశువుల ఆరోగ్య సంరక్షణ కోసం 8వ విడత గాలికుంటు వ్యాధి (ఎఫ్ ఎం డి) నివారణ టీకా కార్యక్రమాన్ని ఆశిష్ సంగ్వాన్, ఐఏఎస్ అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం మార్చి 10, 2026 నుండి ఏప్రిల్ 9, 2026 వరకు నెల రోజుల పాటు కొనసాగుతుంది. జిల్లాలోని 25 మండలాల్లో మొత్తం 1,42,400 ఆవులు , గేదెలకు టీకాలు వేయడం లక్ష్యంగా పెట్టబడింది. ఈ భారీ కార్యక్రమం కోసం పశుసంవర్ధక శాఖ 48 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసింది. ఈ బృందాలు ఇంటింటికి వెళ్ళి ఏ ఒక్క పశువు మిగిలిపోకుండా టీకాలు వేస్తాయి. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, గాలికుంటు వ్యాధి (ఎఫ్ఎండి) అనేది గాలి ద్వారా వేగంగా వ్యాపించే వైరల్ ఇన్ఫెక్షన్ అని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు. "టీకా వేయించడం అనేది కేవలం ఆరోగ్య చర్య మాత్రమే కాదు; ఇది రైతు జీవనోపాధికి ఒక రక్షణ కవచం వంటిది. గాలికుంటు వ్యాధి వల్ల పశువుల పాల దిగుబడి తగ్గడం, వంధ్యత్వం , బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతాయి. ఈ 8వ విడతలో అన్ని ఆవులు, గేదెలకు టీకాలు వేయించడం ద్వారా రైతులు ఆర్థిక నష్టాలను నివారించడం , పశువుల దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు" అని తెలిపారు. పశువైద్య బృందాలు గ్రామాలను సందర్శించే సమయంలో రైతులు , పశువుల యజమానులు పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. గ్రామాలకు బృందాలు వచ్చినప్పుడు పశువులను సిద్ధంగా ఉంచి, వాటిని కట్టి ఉంచాలని పశు సంవర్ధకశాఖ అభ్యర్థించింది. ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్య ,పశుసంవర్ధక అధికారి, కామారెడ్డి నేరుగా పర్యవేక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సంబంధిత, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త డ్రైయిన్ చివర సోక్‌పిట్ ఏర్పాటు పనులకు భూమి పూజ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం లో పలు కార్యక్రమాలలో మంగళవారం పాల్గొని పరిశీలించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మాచరెడ్డి మండలంలో నిర్వహించిన పలు కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పాల్గొని గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలు, మురికి కాలువలు, వీధుల శుభ్రపరిచే పనులు, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి చర్యలను పరిశీలించారు. అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద కొత్త డ్రైయిన్ చివర సోక్‌పిట్ ఏర్పాటు పనులకు మార్కింగ్ కు కొబ్బరికాయలు కొట్టి భూమి పూజ చేశారు. ఈ పనికి సుమారు రూ. 92 వేల వ్యయం అంచనా వేయడం జరిగిందని, గ్రామంలోని అయ్యవారి గుట్టం సమీపంలో ఉన్న పనికిరాని బోర్‌వెల్‌ను మూసివేయడం కూడా ఈ సందర్భంగా నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ సూచించారు. 99 రోజుల ప్రణాళికలో రోజు వారి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని, ఈ కార్యక్రమం లో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డిపిఓ మురళీ, డి ఎల్ పి ఓ శ్రీనివాస్, ఎం ఆర్ ఓ, సరళ, మండల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచితంగా విద్యార్థులకు, మహిళలకు బ్యాగులు, పుస్తకాలు, శిక్షణ లెర్నర్ కిట్ల పంపిణీ

**భువనగిరి మార్చి 10. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రానికి చెందిన ఉదిత ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్, స్కిల్ ఇండియా ఫౌండేషన్ బ్రిడ్జి కేంద్రం, బెంగళూరు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి జిల్లా ప్రత్యేక కలెక్టర్ పాశం విట్టల్, మున్సిపల్ కౌన్సిలర్ పాశం అమర్నాథ్, ఉదిత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షురాలు భాష్యం అలివేలు జనార్దన్ అధ్యక్షతన నైపుణ్య శిక్షణ ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజిత ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ కేంద్రంలో కంప్యూటర్, ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, ఆటోమోటివ్, రిటైల్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, జాబ్ స్కిల్స్ వంటి పలు రకాల కోర్సులలో పొందుతున్న విద్యార్థులు, మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రత్యేక కలెక్టర్ విట్టల్ మాట్లాడుతూ నేడు ఉన్న పరిస్థితుల్లో యువత చెడు మార్గంలోకి వెళ్లకుండా, భాను చదువుకున్న చదువుతోపాటు నైపుణ్య శిక్షణలో అడ్వాన్స్ టెక్నాలజీ కోర్సులు, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్, నర్సింగ్ ట్రైనింగ్, సాఫ్ట్ స్కిల్స్, ఇతర గ్రూపులలో శిక్షణ పొందాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఎవరిపై ఆధారపడకుండా, మనం చదివిన చదువుతో పాటు నైపుణ్యం, ధైర్యం పెంపొందించుకొని, ప్రస్తుత సమాజంలో మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని కోరారు. మనల్ని ఎంతో కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులను గౌరవిస్తూ, వారి కలలను నిజం చేసేందుకు కమ్యూనికేషన్ స్కిల్, లైఫ్ స్కిల్, కస్టమర్ సర్వీస్, సేల్స్ ప్రజెంటేషన్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామీణ, పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలకు ఉచితంగా నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న ఉచిత స్వచ్ఛంద సేవా సంస్థను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. భువనగిరి పట్టణంలో వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పాశం అమర్నాథ్ మాట్లాడుతూ కాళీ సమయంలో ఇలాంటి నైపుణ్య శిక్షణ తీసుకోవడం వల్ల స్వయం ఉపాధి వైపు అడుగులు వేయవచ్చు









అని సూచించారు. ఇంటి దగ్గరే ఉండి, తమ పని తాము చేసుకుంటూ ఆదాయం సమకూర్చుకుంటూ తమ కుటుంబానికి ఆసరాగా ఉండవచ్చునని అన్నారు. ఇలాంటి నైపుణ్య శిక్షణను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఉచిత ఇండస్ట్రియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ చేకూరి రమణ వాసు మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ పొందాలనుకునేవారు ఉచిత ఒకేషనల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ట్రైనింగ్ సెంటర్లు సంప్రదించాలని చెప్పారు. అనంతరం ఘర్షణ పొందుతున్న యువతీ, యువకులకు ఉచితంగా బుక్స్, బ్యాగులు, యూనిఫామ్, కిట్లను ముఖ్య అతిథుల క్షేత్రం మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాశం బుద్వాన్ ఫౌండేషన్ కోనూరు గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య, సంస్థ సభ్యురాలు చేకూరి జయమ్మ, శిక్షణ పబ్బల విజయ, బూడిద సౌజన్య, బొజ్జ రేష్మ, విద్యార్థులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.....

# ముగ్గురు చిన్నారుల హత్య ఘటనపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ భావోద్వేగానికి గురైన షబ్బీర్ అలీ



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి పట్టణంలో జరిగిన హృదయ విదారక ఘటన అందరినీ కలచివేసింది. కన్నతండ్రే కాలయముడై అభం శుభం తెలియని ముగ్గురు చిన్నారులు షిఫత్, ఆయాత్, మరియం, లను చెరువులో పడేసి హత్య చేసిన ఘటన పట్టణ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది. ఈ అమానుష ఘటన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ ని తీవ్రంగా కలిచివేసింది.



**బాధిత తల్లిని ఓదార్చిన షబ్బీర్ అలీ..**

ఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే షబ్బీర్ అలీ మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. తన ముగ్గురు బిడ్డలను కోల్పోయి విలపిస్తున్న తల్లిని చూసి ఆయన కూడా భావోద్వేగానికి గురయ్యారు. ఆమెను ఓదార్చుతూ ధైర్యం చెప్పే సమయంలో ఆయన కళ్లు చెమ్మగిల్లాయి.

**ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.**

ఒక మనిషి ఇంత క్రూరంగా ఎలా ప్రవర్తిస్తాడు? కన్నబిడ్డలను చంపుకోవడానికి మనసెలా ఒప్పింది? ఇది కేవలం ఒక కుటుంబానికి జరిగిన అన్యాయం కాదు, మానవత్వానికే తలవంపులు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు విన్నపం చేశారు దయచేసి మన చుట్టుపక్కల ఎవరైనా ఆకలితో అలమటిస్తుంటే ఆర్థిక ఇబ్బందులు ఉంటే మనకు తోచినంత మనం సహాయం చేయాలన్నారు. అలాంటప్పుడు ఇలాంటి సంఘటనలను మనం అడ్డుకోవచ్చు అన్నారు

**కుటుంబానికి అండగా నిలిచిన షబ్బీర్ అలీ..**

బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందిస్తూ ఆయన పలు హామీలు ఇచ్చారు.బాధిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. ఆ తల్లికి జీవనోపాధి కోసం కాంట్రాక్ట్ ఉద్యోగం కల్పిస్తానని హామీ ఇచ్చారు. నిందితుడికి కఠినమైన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ నాయకుడిగా మాత్రమే కాకుండా ఒక మనిషిగా, ఒక తండ్రిగా స్పందించిన షబ్బీర్ అలీ తీరు కామారెడ్డి ప్రజలను కదిలించింది. ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావించే నాయకుడు ఉండటం మా అదృష్టం అంటూ స్థానికులు ఆయనను ప్రశంసిస్తున్నారు.

# చేనేత కార్మికుల సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలి.....

**ఆలేరు మార్చి 10.(అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలోని చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం నాడు మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆయన నివాసంలో తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్, ఉపాధ్యక్షులు పరకాల చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి గంజి మురళీధర్, కార్యదర్శి మోసం నరహరిలు మర్యాదపూర్వకంగా కలిసి, వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత కార్మికుల రుణమాఫీ కి సంబంధించిన 16.27 లక్షల కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి వచ్చాయని, అవి త్వరలోనే చేనేత కార్మికుల ఖాతాలలో జమ అవుతాయని ప్రభుత్వం ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చేనేత కార్మికులు తీసుకున్న రుణమాఫీ ఫైల్లు బ్యాంకు వారు దగ్గర లేవాని సమాధానం ఇస్తున్నారని చెప్పారు. అధికారులు వెంటనే పరిశీలించి బ్యాంకు నుండి ఇచ్చిన లేఖను పరిశీలించి, రుణమాఫీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత కార్మికుల బ్యాంకు ఖాతాలలో వెంటనే త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం నగదును జమ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న యార్న్ సబ్సిడీ (చేనేత చేయూత) స్థానంలో నేతన్న భరోసా పథకం ప్రకటించి, నేటి వరకు అమలు చేయలేదని అన్నారు. చేనేత కార్మికులకు 2000 రూపాయలు, అనుబంధ కార్మికులకు ఇద్దరికీ 500 రూపాయలను జమ చేస్తూ నూతన భరోసా పథకాన్ని వెంటనే అమలు చేయాలని కోరారు. నేతన్న బీమా పథకంలో 59 సంవత్సరాల లోపల ఉన్నవారికి బీమా కంపెనీలు ఇస్తున్నారని, 59 సంవత్సరాలు పైబడిన చేనేత కార్మికులకు ఎక్స్గ్రేషియా ఐదు లక్షల రూపాయలు టెస్కోలో డబ్బులు లేవని ఏడాదిన్నర కాలంగా ఇవ్వడంలేదని తెలిపారు. షరతులు లేకుండా నేతన్న బీమా పథకం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ఉన్న ఐసిఐసిఐ ఆరోగ్య బీమా పథకం చేనేత కార్మికులకు ఉపయోగకరంగా ఉండేదని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేయడంతో చేనేత కార్మికులు అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చేనేత కార్మికులకు ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. చేనేత పారిశ్రామిక సహకార సంఘాల క్యాష్ క్రెడిట్ రుణం మాఫీ చేయాలని అన్నారు. చేనేత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షెడ్యూల్ పథకం కింద ఇవ్వాలని అన్నారు. జియో టాగ్ చేసిన చేనేత కార్మికులకు త్రిఫ్ట్ పథకం అమలు చేయాలని సూచించారు. చేనేత వస్త్రాలకు దీటుగా వస్తున్న నకిలీ వస్త్రాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. చేనేతకు 11 రకాల వస్త్రాలను రిజర్వు చేసిన చేనేత రిజర్వేషన్ చట్టాన్ని



కచ్చితంగా పూర్తిస్థాయిలో అమలు చేయాలని అన్నారు. గద్వాల జిల్లా రాజోలి, నల్లగొండ జిల్లా చండూర్, నకరేకల్ లో వర్షాకాలంలో మగ్గం లోకి ఓటనీరు చేరిన చేనేత కార్మికులకు స్టాండ్ మగ్గాలు ఇవ్వాలని కోరారు. రద్దయిన కేంద్ర ప్రభుత్వ పథకాలను తిరిగి పునరుద్ధరణ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వెనకబడిన తరగతుల, షెడ్యూల్ కులాల, తెగల, సాంఘిక సంక్షేమ శాఖ, మైనార్టీ గురుకులాలకు టెస్కో నుండి చేనేత వస్త్రాలను ప్రస్తుతం కొనుగోలు చేస్తున్నట్లుగానే భవిష్యత్తులోనూ కొనుగోలు చేయాలని మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. సానుకూలంగా స్పందించిన ఆయన అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# చదువుల తల్లి సావిత్రిబాయ్ పూలే ఆశయ సాధన కోసం ముందుకు సాగుదాం

సావిత్రిబాయ్ స్మారక విగ్రహానికి

పూలమాలలు వేసి, నివాళులు

అర్పించిన మున్సిపల్ చైర్మన్...



**ఆలేరు మార్చి 10. (అఖండభూమి న్యూస్):** ప్రతి ఒక్కరికి చదువు దక్కాలని దృఢ సంకల్పంతో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని భారతదేశం తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా పనిచేసిన సావిత్రిబాయ్ పూలే ఆశయాలను, త్యాగాలను, దేవా దృక్పథాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకొని మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని ఆలేరు మున్సిపల్ చైర్మన్ బీజని బాలమణి భాస్కర్ అన్నారు. మంగళవారం నాడు సావిత్రి బాయ్ పూలే 129వ వర్ధంతి సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆమె స్మారక విగ్రహానికి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులతో కలిసి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళల అభ్యున్నతి కోసం సావిత్రి బాయ్ చేసిన కృషి ఎప్పటికీ మర్చిపోలేనిది అని అన్నారు. మహిళలకు విద్యను అందించకుండా ఆమెను ఎన్నో అవమానాలకు గురి చేసినప్పటికీ తన దృఢమైన సంకల్పంతో అనేక ఆటుపోట్లను ఎదుర్కొని భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలుగా చరిత్రలో ఎక్కడ మే కాకుండా ఎన్నో పాఠశాలలను ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. నేడు ప్రపంచంతో పోటీపడుతూ ఎందరో మహిళలు ఉన్నత స్థానంలో ఉండేందుకు సావిత్రి బాయ్ పూలే చేసిన కృషి ఫలితమేనని అన్నారు. నేటి యువత



చదువుల తల్లి సావిత్రి బాయ్ పూలే ఆశయాల అమలు కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంగిడి ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు వానరాశి మరియమ్మ మార్క్, మల్లెల సరిత శ్రీకాంత్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాము అనిత, మాజీ సర్పంచ్ చింతకింది మురళి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎంఎస్ విజయకుమార్, నాయకులు ముదిగొండ శ్రీకాంత్, పాము శివ , తదితరులు పాల్గొన్నారు...

# భారత దేశ చరిత్రలో మొట్ట మొదటి గొప్పమహిళ జ్ఞానజ్యోతి సావిత్రిబాయి 129వ వర్ధంతి

**ఘన నివాళులు అర్పించిన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్,మాదిగ హక్కుల దండోరా జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు చిలుక రాజానర్సు**

**బెల్లంపల్లి మార్చి 10(అఖండ భూమి న్యూస్):**మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం భారత దేశంలోనే మొట్ట మొదటి గొప్ప మహిళా జ్ఞానజ్యోతి సావిత్రిబాయి 129వ ఈ సందర్భాన్ని పురస్కరించుకొని చిలుక రాజనర్సు మాట్లాడుతూ...

సావిత్రి బాయి 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నయాగావ్ అనే చిన్న పల్లెటూరులో జన్మించి 1840లో తొమ్మిదేళ్ళకే పదమూడేండ్ల మహాత్మ జ్యోతిబాపూలేను పెండ్లి చేసుకొని భర్త సహకారంతో చదువుకున్న అమ్మ సావిత్రిబాయి మొదలుపెట్టిన ప్రతిపని ఈ దేశంలో విప్లవాత్మకమైనది అలాగే ఈ దేశంలో మొదటిది అన్నారు.అమ్మ సావిత్రిబాయి సమాజం నుండి చీత్కారాలను స్వంత ఇంటి నుండి గెంటివేతను అనుభవించి బ్రాహ్మణులనుండి దారిలో పాఠశాలకు వెళ్తుంటే తిట్లను పెండ,బురద,రాళ్ళ దెబ్బలను భరిస్తూ తన వెంట సంచిలో ఇంకో జత చీరె జాకెట్ పెట్టుకొని బాలికలకి ముఖ్యంగా ఈ దేశంలోని శూద్ర అతిశూద్ర మహిళలకి చదువు చెప్పిన ఈ దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని అన్నారు. కామన్ స్కూల్ సిస్టమ్ ని దేశంలో తొలిసారి నడిపించారు.సార్వత్రిక విద్య కోసం,కులరహిత సమాజం కోసం తన జీవితాంతం పోరాడారు అన్నారు. ఆ రోజుల్లో దళితుల కోసమని స్వయంగా తన ఇంట్లో బావిని తవ్వించి మంచి నీళ్ళని అందించారాని.1870లో తీవ్ర కరువుకి చనిపోయిన కుటుంబాల అనాథ పిల్లలకి 52 పాఠశాలలు నడిపించి భోజన కేంద్రాలేర్పాటు చేసిన నేటి మధ్యాహ్న భోజన విధానానికి ఆద్యురాలు అయ్యారన్నారు. బడిబయటి పిల్లలను పాఠశాలలకి ఆకర్షించేందుకు,బాలకార్మికులైన పిల్లలను తమ తల్లిదండ్రులు పాఠశాలలకు పంపేందుకని స్టైఫండ్స్ ఇచ్చిందని,అలాగే వయోజనులకు, పొద్దంతా పనిచేసుకునే వారికి రాత్రి పాఠశాలలను నడిపించి,వితంతు పునర్వివాహాలు జరిపించిందన్నారు. బాల్య వివాహాలను అడ్డుకొని సత్యశోధక సమాజ్ మహిళా విభాగం నిర్వాహకురాలిగా బాధ్యతలను నిర్వహించింది అన్నారు.అదే కాకుండా పురోహితులు లేకుండా 1873,డిసెంబర్ 25న భార్యను కోల్పోయిన ఒక యువకుడికి తన స్నేహితురాలి కూతురుకి పెండ్లి చేసిందని,ఆ రోజుల్లోనే తన తల్లిగారింట్లో గణేష్ అనే బ్రాహ్మణ యువకుడు షార్జా అనే మహర్ యువతి ప్రేమించుకున్నందుకు గ్రామస్తులందరు గ్రామచావిడిలో బంధించి పరువు హత్యకు పాల్పడబోతుంటే వాళ్ళ మధ్యకు వెళ్ళి ధైర్యంగా అడ్డుకుని ఆ జంటని పూనేలోని తన భర్త దగ్గరికి పంపి కులాంతర వివాహాలు జరిపించిన వ్యక్తి అన్నారు.1852లో మహిళా సేవా మండలి ని స్థాపించింది గాంధీ పుట్టకముందే చరఖాపట్టి స్వంతగా నేసుకున్న ఖాదీ వస్త్రాలను ధరించిన స్వదేశీ నినాథ సృష్టికర్త సావిత్రి బాయి పూలే అన్నారు.వితంతువులైన బ్రాహ్మణ మహిళలు మగవారి దురహంకారానికి అఘాయిత్యాలకి బలై గర్భవతులైతే కడుపు తీసేయించడం లాంటి నాటు ప్రమాధకర పద్దతులకి భ్రూణహత్యలని వ్యతిరేకిస్తూ లేదా ఆ మహిళలను చంపేయడం లాంటి దుర్మార్గాలకి వ్యతిరేకంగా,ప్రత్యామ్నయంగా వారికోసం 1868 లో 'భ్రూ)ణహత్య నిరోధక వసతి గృహాశీని నడిపిందన్నారు.ఆ గృహంలో బిడ్డలని కన్న మహిళలు గృహం విడిచి తమ స్వంత ఇంటికి వెళ్ళేటపుడు తమతో పాటు ఆ బిడ్డలని తీసుకెళ్ళవచ్చు లేదా గృహంలోనే వదిలిపెట్టి పోవచ్చు, అలా1874లో ఒక బ్రాహ్మణ వితంతువు వదిలిపెట్టి పోయిన మగ శిశువుకి యశ్వంత్ రావు పూలే అని నామకరణం చేసి సావిత్రిబాయి దంపతులు సాదుకున్నారు అన్నారు.ఆధునిక ఇంగ్లీష్ విద్యని తమ విముక్తి మాతగా అభిమానిస్తూ ఇంగ్లీష్ చదువులని ప్రోత్సహించింది.ఆ రోజుల్లో వాల్వేకర్ అనే అతను నడిపే ' గృహిణి ' అనే పత్రికని చదివి ' మీరు నగరాల్లోని స్త్రీల కోసమే ఎక్కువ విషయాలు రాస్తున్నారు కానీ అన్ని చోట్ల ఉండే స్త్రీల గురించి



రాయాలి ' అని సూచించింది అన్నారు. 1854 లో ' కావ్యఫూలే ' కవితా సంపుటిని , 1891 లో ' భావన్ కషి సుబోధ రత్నా కర్ మరో కవితా సంపుటిని వెలువరించిన ఆధునిక భారతీయ కవిత్వానికి ఆధ్యురాలు అమ్మ సావిత్రిబాయి అని అన్నారు . జ్యోతిబాపూలే కి ఆమె రాసిన లేఖలు ప్రపంచంలోని అతి గొప్ప లేఖలుగా లెక్కించదగినవి అని అన్నారు. 1890 లో పూలే చనిపోయినంకా తానే చితికి నిప్పుని పెట్టి 60 ఏళ్ళ వయసులో ' సత్యశోధక్ సమాజ్ ' బాధ్యతలు చేపట్టి0దాని అన్నారు.1897 లో ప్లేగు వ్యాధిగ్రస్తులకి వైద్యుడైన పెంచుకున్న కొడుకు యశ్వంత్ రావు పూలే తో కలిసి మాంగ్ (దళిత ) పిల్లలని చంకన వేసుకుని సేవలు చేస్తూ మార్చి 10 న అదే ప్లేగు వ్యాధికి గురై మరణించింది ఈ సందర్భంగా వారికివే మా ఘన నివాళులు అర్పిస్తున్నాము మన్నారు.మన అందరం మాత సావిత్రి బాయి ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళడమే మనం ఆమెకు ఇచ్చే ఘన నివాళులన్నారు...

# పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి.....

**రైతాంగానికి ఇబ్బందిగా మారిన యూరియా యాప్ ను వెంటనే రద్దు చేయాలి.....**



**మోటకొండూర్ మార్చి 10. (అఖండభూమి న్యూస్)**:కేంద్ర ప్రభుత్వం పశ్చిమ ఆసియా దేశాలలో యుద్ధ వాతావరణాన్ని సాకుగా తీసుకొని పెంచిన వంట గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు, జిల్లా నాయకులు బోలగాని జయరాములు డిమాండ్ చేశారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి నాయకులు కొల్లూరు సుధాకర్ అధ్యక్షత వహించగా వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పెంచిన వంట గ్యాస్ ధరను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తీసుకువచ్చిన కపాస్ యాప్ ద్వారా రైతులకు యూరియా దొరకక అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ పై 60 రూపాయలు, వాణిజ్య సిలిండర్ పై 115 రూపాయలు పెంచుతూ ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతుందని ఆరోపించారు. పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. గతంలో 450 రూపాయలు ఉన్న గ్యాస్ ధర లేదు 10,50 రూపాయలకు పెంచడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. రైతులకు యూరియా కొరతను నివారించేందుకు తీసుకువచ్చిన యూరియా యాప్ లో వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. యూరియా యాప్ లో రైతులు స్లాట్ బుక్ చేసుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వరి పంటకు యూరియా వేయకపోవడంతో దిగుమతి రాక రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. యూరియా యాప్ ను తక్షణమే రద్దుచేసి, ఒక ఎకరానికి సరిపడా మిరియాలు తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంవత్సరం పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందాయని అన్నారు. ఎన్నికలకు ముందు బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక ఏట కోటి ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, పేదల ఖాతాలలో నగదు జమ, రైతులకు కనీసం మద్దతు ధర చట్టం, దారిద్రపు నిర్మూలన లాంటి అనేక వాగ్దానాలను బిజెపి చేసి, గత 11 సంవత్సరాలుగా ప్రజలను మోసం చేసిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిత్యవసర వస్తువుల ధరల పెంపు, వంట గ్యాస్ ధరల పెంపు లాంటి అనేక చర్యలకు పాల్పడుతూ, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించిందని ఆరోపించారు. దేశ సహజ సంపదలు ఆదాని, అంబానీలకు కట్టబెడుతూ ప్రజల ఆస్తులను దారా దత్తం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద ప్రజలపై అతనపూ బారాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కొల్లూరి ఆంజనేయులు, నాయకులు వంగపల్లి సాయిలు, చెరుకు అనిల్, చీరాల ఉపేందర్, కొల్లూరు రమేష్, శ్రీహరి, సిహెచ్ రోమన్, బందేల పోచయ్య, మొగిలిపాక నరసింహ, తదితరులు పాల్గొన్నారు....

## డబుల్ బెడ్‌రూమ్ కాలనీలలో పరిశుభ్రతకు ప్రాధాన్యం

**ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక చర్యలు**







**జడ్చర్ల, మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో జడ్చర్ల మండలంలోని బండమీదిపల్లి, ఖానాపూర్ గ్రామాల్లోని డబుల్ బెడ్‌రూమ్ కాలనీలలో ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. కాలనీల పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, కాలువలను శుభ్రం చేయడం, నీరు నిల్వ ఉండకుండా చర్యలు చేపట్టడం వంటి పనులను అధికారులు చేపట్టి కాలనీలను పరిశుభ్రంగా మార్చే దిశగా చర్యలు తీసుకున్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలని అధికారులను గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు. కాలనీలలో నివసించే ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంలో భాగస్వాములు కావాలని సూచించారు. పరిశుభ్రత వల్లనే ఆరోగ్యకరమైన జీవన వాతావరణం ఏర్పడుతుందని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లో వేయాలని అవగాహన కల్పించారు.ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాలు, పట్టణాల్లో పరిశుభ్రత, మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ కాలనీలలో నివసించే ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో గృహ నిర్మాణ శాఖ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్రలో పరిశుభ్రత పనులపై ఉన్నతాధికారిణి తనిఖీ

**ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా క్లీనింగ్ కార్యక్రమాల పరిశీలన**

**డ్రైనేజీ పూడిక తొలగింపు, డీఆర్‌సీసీ కేంద్రం, కంపోస్టింగ్ షెడ్ పనులపై సమీక్ష**





**మహబూబ్ నగర్, మార్చి 10. అఖండ భూమి న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో కొనసాగుతున్న పరిశుభ్రత కార్యక్రమాలను పురపాలక శాఖ డైరెక్టరేట్ కార్యాలయం జాయింట్ డైరెక్టర్, నోడల్ అధికారి మమత మంగళవారం క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని కోయిల్‌సాగర్ రోడ్డులో డ్రైనేజీ కాల్వల్లో పేరుకుపోయిన పూడికను తొలగిస్తున్న పనులను ఆమె పరిశీలించారు. వర్షాకాలం ముందు డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా పూడికను పూర్తిగా తొలగించి, కాల్వలను శుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు.అలాగే మున్సిపాలిటీ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో నిర్వహిస్తున్న పరిశుభ్రత కార్యక్రమాలు, చెత్త సేకరణ విధానం, వ్యర్థాల నిర్వహణపై చేపడుతున్న చర్యలను ఆమె సమీక్షించారు. పట్టణంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా ప్రతిరోజూ పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు.ఇదే సందర్భంగా డి.ఆర్.సి.సి (డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్) కేంద్రాన్ని సందర్శించి అక్కడ చెత్తను వేరు చేసి నిల్వ చేసే విధానాన్ని పరిశీలించారు. అనంతరం కంపోస్టింగ్ షెడ్‌ను పరిశీలించి తడి వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చే ప్రక్రియను తెలుసుకున్నారు. పట్టణ పరిశుభ్రతకు సంబంధించి చేపడుతున్న పనులు సమర్థవంతంగా కొనసాగాలని ఆమె అధికారులకు సూచించారు. పట్టణంలో పరిశుభ్రతను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజల్లో కూడా పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్, మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకులు నారెడ్డి మోహన్ రెడ్డి మృతి పట్ల షబ్బీర్ అలీ సంతాపం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మార్చి 10 (అఖండ భూమి న్యూస్);** రామారెడ్డి మాజీ జెడ్పిటిసి, పోసానిపేట వాస్తవ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ నమ్మకమైన సీనియర్ నాయకులు నారెడ్డి మోహన్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించడం అత్యంత బాధాకరమని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ మంగళవారం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర వార్త తెలిసిన వెంటనే షబ్బీర్ అలీ తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు. మోహన్ రెడ్డితో ఉన్న దశాబ్దాల అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, పార్టీకి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. "మోహన్ రెడ్డి మరణం కాంగ్రెస్ పార్టీకి, వ్యక్తిగతంగా నాకు తీరని లోటు. నిరంతరం ప్రజల కోసం పరితపించే గొప్ప నాయకుడిని మనం కోల్పోయాము. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. మోహన్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో దైవం ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కామారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.

## అబద్దాల ప్రకారం మాని, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు డిమాండ్....**



**భూదాన్ పోచంపల్లి మార్చి 10. (అఖండభూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల డబ్బుతో అబద్ధపు ప్రచారాలు చేస్తూ, మలయాళం పత్రికలలో కోట్ల రూపాయల ప్రకటనలు గుప్పిస్తూ, ప్రజలను మోసం చేస్తున్నారని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ ఆరోపించారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామ శాఖ సమావేశం నాయకులు కంజర్ల అశోక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి, కేరళ రాష్ట్రంలోని లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్ డి ఎఫ్) ప్రభుత్వానికి నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉన్నదని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అనేక హామీలు ఇప్పటికీ అమలు చేయడం లేదని అన్నారు. నెలకు 4వేల పెన్షన్, నిరుద్యోగ భృతి, రైతు భరోసా ఐదు విడతలలో ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికీ 3 దఫాలు ఇవ్వకుండా రైతాంగాన్ని మోసం చేశారని ఆరోపించారు. వ్యవసాయ కార్మికులకు కూలి బంధు పథకం పేరుతో రెండు సంవత్సరాలుగా కేవలం సర్వేలు మాత్రమే చేస్తున్నారని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఎక్కడ అమలు అవుతుందో చెప్పాలని డిమాండ్ చేశారు. దళిత బంధు పథకానికి బదులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ బంధు పథకం ఎందుకు అమలు చేయాలలేదో చెప్పాలని నిలదీశారు. దళితులను పూజారులుగా నియమించి, దశాబ్దాలుగా కొనసాగుతున్న కులవివక్షతకు సవాల్ విసిరిందని తెలిపారు. కులవివక్షతపై యుద్ధం ప్రకటించిన కేరళ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. కేరళ రాష్ట్రంలో సామాజిక సమానత్వానికి గొప్ప ఉదాహరణగా నిలిచి, దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటున్నాడని చెప్పారు. మన రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో నాగర్ కర్నూల్ జిల్లా తాండూర్ మండలంలోని కుమ్మెర గ్రామంలో పసిపాప మరణించిన ఘటనలో అగ్రవర్ణ ఆధిపత్య కులాల వారికి ఉన్న రాజకీయ మద్దతు కొనసాగుతుందని ఈ ఘటనే ఉదాహరణ అని అన్నారు.దళితులకు రక్షణ కల్పించడంలో కేరళ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని నీతి ఆయోగ్ ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుకు చేశారు. శ్రామికుల హక్కుల కోసం, లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కేరళ రాష్ట్ర ప్రభుత్వం ముందుండి పోరటం చేస్తోందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న కర్ణాటక రాష్ట్రంలో కార్మికులపై బాటలు మోపుతూ 11గంటల పని విధానాలను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. వ్యవసాయ కార్మికులకు ప్రత్యేక చట్టాన్ని తీసుకువచ్చి, చట్టబద్ధ హక్కులు కల్పించిన ఏకైక రాష్ట్రం కేరళ ప్రభుత్వం మాత్రమే నిలిచిందని అన్నారు. కేరళ రాష్ట్రంలో భూమిలేని పేదలకు హక్కులు కల్పించే కార్యక్రమాలు అమలు అవుతున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన అశోక్ కు కౌన్సిలర్ ఆర్థిక సహాయం



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, 29వ వార్డు కమల నెహ్రూ కాలనీకి చెందిన మల్లమారి అశోక్ స్నేహితులతో కలిసి బైకుపై నిజామాబాద్కు వెళుతుండగా ప్రమాదవశాత్తు అశోక్ కాలు ఎముక విరిగి తనకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాదులో ఆపరేషన్ చేయించుకొని ఇంటికి వచ్చిన బాధితుడిని వార్డు కౌన్సిలర్ తిరుమల సుమన్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం జరిగిన సంఘటన విషయాలను, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుడు నిరుపేద కావడంతో కౌన్సిలర్ ఆర్థిక సహాయం చేశారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు పాషా, వినోద్, సాయి, రాజు కాలనీవాసులు ఉన్నారు.

## గ్రామ అభివృద్ధే నా లక్ష్యం

**-సర్పంచ్ మనీషా సంజీవ్**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మండలంలోని నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటైన పల్లె (హరిపూర్)లో బుధవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ అధ్యక్షతన గ్రామ సభను నిర్వహించారు. ఈ సభలో గ్రామానికి సంబంధించిన పలు సమస్యలు, అధివృద్ధి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు, గ్రామంలో మౌలిక వసతులు పారిశుద్ధ నిర్వహణ త్రాగు నీటి సరఫరా, విధిదీపాలు, డ్రైనేజీ వ్యవస్థ పై గ్రామస్తులు సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మనీషా సంజీవ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ప్రజల సమస్యలపై ప్రాథన్యత ఇస్తామని తెలిపారు. గ్రామ సభలో సభ్యులు మాట్లాడిన ప్రతి అంశాన్ని పరిశీలించి ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి వినయ్ కుమార్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్ కె చిన్నారెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారి సహకారంతో దశలవారీగా గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె గ్రామస్తులకు భరోసాఇచ్చారు. గ్రామ సభకు హాజరైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ గ్రామసభలో ఉప సర్పంచ్ సుంకపక రవి, ఇన్చార్జి సెక్రెటరీ లోక హరీష్ రెడ్డి, వెటర్నరీ డాక్టర్ రాజేశ్వర్, జీపీఓ జక్కా శ్రవణ్, వార్డ్ మెంబర్లు బేర చంద్రశేఖర్, ఎల్క శాంతి, మాధురి, లావణ్య, మధుమిత, సీ ఎ సర్దా, సంతోష, ఆశ వర్కర్ జ్యోతి, లైన్మెన్ రాజు , డీలర్ గణేష్, సర్దా గంగాధర్, సుధాకర్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 12 ఏండ్లు పూర్తి చేసుకున్న బెల్లంపల్లి శివభక్తమార్కండేయ దేవాలయం

**బెల్లంపల్లి శివభక్త మార్కెండేయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా అన్న ప్రసాద వితరణ**





**బెల్లంపల్లి మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శివభక్త మార్కెండేయ ఆలయం 12 సంవత్సరాలు పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా మంగళవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం శివభక్తమార్కండేయ దేవాలయ పద్మశాలి సంఘనాయకుల ద్వారా అన్నప్రసాద వితరణ నిర్వహించారు.ఈ అన్నప్రసాద వితరణ శివభక్తమార్కండేయ ఆలయ మహిళా కమిటీ ద్వారా,అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమం శివభక్త మార్కండేయ ఆలయ మహిళా కమిటీ చైర్మన్ సామల శోభరాణి సత్యనారాయణ,ఆలయం మహిళా కమిటీ కార్యదర్శి బైరీ పద్మావతి, మెరగు మహేశ్వరీ ప్రబాకర్, ఏళ్ళ జయశ్రీనివాస్ మంతెన లత భాస్కర్, అనిత సుదర్శన్,అడేపు పద్మరవి,రుక్మిణి లక్ష్మీనారాయణ,బెల్లంపల్లి పద్మశాలి సొసైటీ నాయకులు కుడికాల పాపయ్య,మెరగు ప్రబాకర్, మంచికట్ల రాజు,ఈగ వెంకటస్వామి, చిదురల ఉమాప్రసాద్,సుంకే లక్ష్మణ్, సామల సత్యనారాయణ,కొలిపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

## పూలే కు నివాళులర్పించిన ఉపాధ్యాయులు

**-లిల్లీపుట్ పాఠశాలలో..**

**-సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా..**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 129వ వర్ధంతి సందర్భంగా ఉపాధ్యాయులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలో అసమానతల మీద అలుపెరుగని పోరాటం చేసి అణగారిన వర్గాల్లో విద్య వ్యాప్తి కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ వారి ఆశయ సాధనకు పునరాంకితం కావాలన్నారు. నివాళులు అర్పించిన వారిలో ప్రిన్సిపాల్ దాసు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తదితరులు ఉన్నారు.

## శ్రీ భాషిత విద్యార్థి అంతర్జాతీయ అబాకస్ పోటీలకు ఎంపిక

**-4వ తరగతి విద్యార్థి రిష్విక్..**

**-సంతోషం వ్యక్తం చేసిన కరస్పాండెంట్ సుందర్..**




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, ఈమధ్య హైదరాబాదులో నిర్వహించిన అబాకస్ జాతీయస్థాయి పోటీలకు స్టార్ జూనియర్ లెవెల్ ఫోర్ లో శ్రీ భాషిత పాఠశాల నాలుగవ తరగతి విద్యార్థి రిశ్విక్ అత్యుత్తమ ప్రతిభ ప్రదర్శించి అబాకస్ అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసులోనే గణితంలో వేగంగా లెక్కలు చేయగల సామర్థ్యాన్ని చూపిస్తూ మంచి ప్రతిభను చాటుకున్నాడన్నారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు అనేకం సాధించాలని ఆకాంక్షించారు. భాషిత విద్యార్థులు సమగ్ర అభివృద్ధి కోసం పాఠ్యాంశాలతో పాటు అబాకస్, సైన్స్ ఫెయిర్, క్రీడలు, సంస్కృతిక విభిన్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీయడం మా ముఖ్య లక్షమని, తమ పాఠశాల విద్యార్థి అంతర్జాతీయ స్థాయికి ఎంపిక కావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో మాదరి ప్రణవ్ కు 2వ బహుమతి

**-అభినందించిన సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు..**



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మార్చి 10 (అఖండ భూమి న్యూస్):** ఈనెల 7 నుంచి 9 వరకు నెల్లికుదురు, మహబూబాబాద్ జిల్లాలో జరిగిన 69వ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అండర్ 14 టోర్నమెంట్లో సెయింట్ పాల్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న మాధురి ప్రణవ్ ప్రతిభను కనబరిచి రెండవ బహుమతిని పొందాడు. మహబూబాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్ రెడ్డి, మార్కంటి గంగ మోహన్ ప్రణవ్ ను అభినందించారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559